జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.



సంపుటి 16 సంచిక 32 విశాఖపట్నం ఆదివారం 24 సెప్టెంబరు 2023 8 పేజీలు వెల : 5.00


## చట్టం తమదేనని..

# పౌరులు భావించాలి

### ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



న్యూఢిల్లీ : దేశ పౌరులు చట్టం తమదేనని భావించాలి అని ప్రధాని మోడీ అన్నారు. దేశరాజధాని ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అంతర్జాతీయ న్యాయవాదుల సదస్సు జరుగుతుంది. 'ఎమర్జింగ్ ఛాలెంజెస్ ఇన్ జస్టిస్ డెలివరీ సిస్టమ్' అనే అంశంపై బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ సదస్సును నిర్వహిస్తోంది. రెండురోజులపాటు జరగనున్న ఈ సదస్సులో శనివారం ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. 'న్యాయవ్యవస్థ, బార్‌లు భారతదేశ న్యాయవ్యవస్థకు సంరక్షకులుగా ఉన్నాయి. స్వాతంత్ర్య పోరాటంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించారు. ప్రజల ప్రయోజనాల కోసం న్యాయవాద వృత్తిలో భాష యొక్క సరళతపై దృష్టి పెట్టాలి. ప్రధానంగా దేశ పౌరులు చట్టం తమదేనని భావించాలి.' అని అన్నారు. అలాగే అభివృద్ధి చెందిన దేశం యొక్క లక్ష్యాన్ని సాధించడానికి భారతదేశంలోని న్యాయవ్యవస్థకు బలమైన, స్వతంత్ర మరియు నిష్పాక్షికమైన పునాదులు అవసరం అని మోడీ అన్నారు. సరళమైన భాషలో కొత్త చట్టాలను రూపొందించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. దీనికి డేటా ప్రొటెక్షన్ చట్టాన్ని మోడీ ఉదాహరణగా చెప్పారు. ఏదైనా చట్టం రెండు భాషల్లో ఉండాలి. ఒకటి న్యాయవ్యవస్థ తగ్గట్టుగా.. ఇంకొకటి సామాన్య పౌరులకు అర్థమయ్యేవిధంగా ఉండాలి అని మోడీ అన్నారు. ప్రస్తుతం హిందీ, తమిళం, గుజరాతీ, ఒడియా అనే నాలుగు భాషల్లో సుప్రీంకోర్టు తీర్పులను అనువదించేందుకు కృషి చేసినందుకు మోడీ అభినందించారు. కాగా, ఈ సదస్సులో ప్రధాని మోడీతోపాటు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రారు మేఘ్వాల్ పాల్గొన్నారు. ఈ సదస్సులో డివై చంద్రచూడ్ మాట్లాడుతూ.. 'న్యాయవ్యవస్థలోని వ్యక్తులు వివిధ అధికార పరిధి, దృక్కోణాల నుండి ఒకరి నుండి మరొకరు నేర్చుకోవచ్చు. ఈ రెండు రోజుల సదస్సుకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న న్యాయమూర్తులు, సుప్రీంకోర్టు వివిధ హైకోర్టుల నుండి నా సహచరులు, గ్లోబల్ ప్రాక్టీషనర్లు, న్యాయ పండితులు పాల్గొంటున్నారు.' అని అన్నారు. జస్టిస్ డెలివరీలో ఎలాంటి సవాళ్లు ఉండవు. కానీ మనం జస్టిస్ డెలివరీలో ఎదురయ్యే సవాళ్ల పరిష్కారాలను కనుక్కోవాలి. అలాంటి పరిష్కారాలను కనుగొనేరోజు వస్తుందని భావిస్తున్నాను. ఏదేమైనా దేశాలు, సంస్థలు ముఖ్యంగా వ్యక్తులు, ఒకరితో ఒకరు సన్నిహితంగా ఉండటానికి సిద్ధంగా ఉన్న ప్రపంచంలో సాధ్యం కానిది లేదు అని ఆయన అన్నారు.

# ప్రజలే.. మన బలం..

- ప్రతీ బహుజనుడు పార్స్ నూతన రాజకీయ పార్టీ కార్యకర్త కావాలి...
- అన్ని కులాల ప్రతినిధులతో పార్టీ ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తాం...
- గడప గడపను తట్టి మన కార్యకర్త పార్స్ ఆశయాలను వివరించాలి...
- నూతన రాజకీయ పార్టీ పార్లమెంటరీ ప్రతినిధులు, కార్యకర్తల
- సమావేశంలో దిశానిర్దేశం చేసిన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

నేషనల్ చైర్మన్ డాక్టర్ శివ భాగ్య రావు...



విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి) : విజయవాడ స్నేహ గ్రూప్ ఆఫీస్ లో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు కాబోతున్న నూతన రాజకీయ పార్టీ సంబంధించి ఆంధ్ర రాష్ట్రం నలుమూలల నుండి పార్లమెంటరీ ప్రతినిధులు, ఇతర సభ్యులతో శనివారం స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు యాదవ్ అధ్యక్షతన ఏర్పాటయింది . ఈ కార్యక్రమంలో వివిధ ప్రధాన బహుజన కులాలు హాజరవగా ,ప్రధాన ఏజెండా అవినీతికి ఆస్కారం లేని బీసీ ముఖ్యమంత్రిని ఎన్నుకోవడం అనే నినాదంతో ముందుకు రాబోతున్న కొత్త రాజకీయ పార్టీ సభ్యులు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి భవిష్యత్తు ఎన్నికల ప్రణాళికల గురించి, జరగబోవు ఎన్నికలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీకి ఆధిక్యం రాని పరిస్థితి , హంగ్ అసెంబ్లీ ఏర్పడినట్లయితే పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ద్వారా ఉన్నత ఆశయాలతో ఏర్పడే నూతన రాజకీయ పార్టీ ప్రముఖ పాత్ర పోషించబోతుందని కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 2019 ఎన్నికలలో సుమారు 75 అసెంబ్లీ స్థానాల వరకు 15 వేల ఓట్ల మెజారిటీ లోపు

(మిగతా 2లో..)

# 'బికినీ'ని ప్రయోగానికి రెడీ అవుతన్న ఇస్రో..



శ్రీహరికోట, : ఇస్రో తన పీఎస్ఎల్వీ రాకెట్‌తో భూ ఉపరితలం నుంచి 500 కిలోమీటర్ల ఎత్తుకు తీసుకెళ్లి ఎక్స్‌ప్లోరేషన్ కంపెనీ రీ-ఎంట్రీ వాహనం 'బికినీ'ని ప్రయోగించనుంది. బికినీ మళ్లీ భూమికి తిరిగి వస్తుంది. ఈ సమయంలో దాని రీ-ఎంట్రీకి సంబంధించి అనేక పరిశోధనలు నిర్వహించబడతాయి. కేవలం 40 కిలోల బరువున్న ఈ బికినీ సముద్రంలో పడనుంది. ది ఎక్స్‌ప్లోరేషన్ కంపెనీ లక్ష్యం దాని బికినీ స్పేస్‌క్రాఫ్ట్ ద్వారా అంతరిక్షంలో డెలివరీలు చేయడం.సరికొత్త ప్రయోగాలతో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) దూసుకుపోతోంది. ఆకాశమే హద్దుగా కదం తొక్కుతోంది. వచ్చే ఏడాది జనవరి 2024లో తన పీఎస్ఎల్వీ రాకెట్‌తో యూరోపియన్ స్పేస్ క్రాఫ్ట్ బికినీని ప్రయోగించనుంది ఇస్రో. ఈ వ్యోమనౌక పేరు బికినీ. దీనిని యూరోపియన్ స్టార్టప్ ది ఎక్స్‌ప్లోరేషన్ కంపెనీ రూపొందించింది. బికినీ నిజానికి కంపెనీ పెద్ద పునర్వినియోగ రీ-ఎంట్రీ మాడ్యూల్, నిక్స్ చిన్న వెర్షన్.ఇస్రో తన పీఎస్ఎల్వీ రాకెట్‌తో భూ ఉపరితలం నుంచి 500 కిలోమీటర్ల ఎత్తుకు తీసుకెళ్లి ఎక్స్‌ప్లోరేషన్ కంపెనీ రీ-ఎంట్రీ వాహనం 'బికినీ'ని ప్రయోగించనుంది. బికినీ మళ్లీ భూమికి తిరిగి వస్తుంది. ఈ సమయంలో దాని రీ-ఎంట్రీకి సంబంధించి అనేక పరిశోధనలు నిర్వహించబడతాయి. కేవలం 40 కిలోల బరువున్న ఈ బికినీ సముద్రంలో పడనుంది. ది ఎక్స్‌ప్లోరేషన్ కంపెనీ లక్ష్యం దాని బికినీ స్పేస్‌క్రాఫ్ట్ ద్వారా అంతరిక్షంలో డెలివరీలు చేయడం. జనవరి రీ-ఎంట్రీ మిషన్‌లో బికినీ విజయవంతమైతే.. అది వాణిజ్య విమానాల కొత్త ప్రపంచానికి తలుపులు తెరుస్తుంది. అంటే అంతరిక్షంలో ఏ వస్తువునైనా చౌకగా డెలివరీ చేయవచ్చు.

# 7.5 లక్షల కోట్ల అక్రమాలు..

### కాగ్ రిపోర్టుపై ప్రధాని మౌనం: సీఎం స్టాలిన్



చెన్నై: ప్రధాని మోదీతో పాటు ఆయన క్యాబినెట్‌పై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ తీవ్ర విమర్శలు చేశారు. కాగ్ రిపోర్టు ఇచ్చిన అక్రమాలపై ప్రధాని మోదీ స్పందించడంలేదని ఆరోపించారు. 2024 ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. కాషాయ పార్టీ ఆగడాలను ఆపేందుకు ప్రజలంతా ఏకం కావాలన్నారు. మత, విభజన, నిరంకుశ, కార్పొరేట్ రాజకీయాలను తరిమికొట్టాలన్నారు. స్పీకింగ్ ఫర్ ఇండియా పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన స్టాలిన్.. కాగ్ ఇచ్చిన రిపోర్టుపై మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఇండియా కూటమి అవినీతికి పాల్పడుతున్నట్లు మోదీ ఆరోపిస్తున్నారని, కానీ మోదీ పాలనలో దాగిన అవినీతిని కాగ్ ఎత్తిచూపిందని, ఆ రిపోర్టును మీరు చదివారా, ప్రత్యేక పార్లమెంట్ సెషన్‌లో దాని గురించి చర్చించారా అని స్టాలిన్ అడిగారు. మోదీ సర్కార్‌లో సుమారు 7.5 లక్షల అక్రమాలు జరిగినట్లు కాగ్ తన నివేదికలో పేర్కొన్నది. దీని పై మోదీ తన మౌనాన్ని వీడాలన్నారు. బీజేపీ ప్రభుత్వంలో అయిదు సీలు ఉన్నాయని, కమ్యూనలిజం(మతతత్వం), కరప్షన్(అవినీతి), కార్పొరేట్ పెట్టుబడిదారులు(కార్పొరేట్ క్యాపిటలిజం), చీటింగ్, క్యారెక్టర్ హత్యలకు పాల్పడుతోందని స్టాలిన్ ఆరోపించారు.

**అక్రమంగా జైళ్లలో మగ్గుతున్న వారి మాటేమిటి ?**

(వివరాలు 4లో..)


మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతి రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రెట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వాములు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.

రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683


# తొలి రోజు ముగిసిన చంద్రబాబు సీఐడీ విచారణ



రాజమహేంద్రవరం: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు తొలి రోజు సీఐడీ విచారణ ముగిసింది. రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు కాన్ఫరెన్స్ హాలులోనే అధికారులు విచారణ చేపట్టారు. సీఐడీ డీఎస్పీ ధనుంజయుడు నేతృత్వంలోని 12 మంది సభ్యుల బృందం ఆయన్ను ఉదయం 9.45 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విచారించింది. చంద్రబాబు తరపు న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ సమక్షంలో ఈ విచారణ కొనసాగింది. విచారణకు ముందు, తర్వాత చంద్రబాబుకు వైద్య పరీక్షలు నిర్వహించారు. చంద్రబాబును రెండు రోజుల పాటు సీఐడీ కస్టడీకి ఇస్తూ విజయవాడలోని ఏసీబీ న్యాయస్థానం శుక్రవారం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం జ్యుడిషియల్ రిమాండులో ఉన్న చంద్రబాబును రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం ప్రాంగణంలోనే విచారించాలని కోర్టు సూచించింది. శని, ఆదివారాలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల మధ్యే విచారించాలని, గంటకోసారి అయిదు నిమిషాల విరామమిచ్చి న్యాయవాదిని సంప్రదించుకునేందుకు అవకాశమివ్వాలని పేర్కొంది. ఈ మేరకు ఏసీబీ న్యాయస్థానం న్యాయాధికారి హిమబిందు ఆదేశాలిచ్చారు. చంద్రబాబుపై థర్డ్ డిగ్రీ ప్రయోగించరాదని, ఎలాంటి తీవ్రమైన చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. కస్టడీకి తీసుకునే ముందు, కస్టడీ ముగిసిన తర్వాత ఆయనకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. విచారణను సీఐడీకి చెందిన వీడియోగ్రాఫర్‌తో మాత్రమే రికార్డు చేయించాలని, ఆ వీడియో మొత్తాన్ని సీల్డ్‌కవర్‌లో న్యాయస్థానానికి సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్న విషయం తెలిసిందే.

# ప్రజలే.. మన బలం...







(మొదటి పేజీ తరువాయి)

గెలుపు ఓటమి అనేవి సంభవించాయని,ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితులలో షెడ్యూల్ కులాల సబ్ ప్లాన్ నిధుల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తిగా ప్రక్కదారి పట్టిస్తుందని కార్యక్రమంలో పాల్గొన్న చాలామంది సభ్యులు అభిప్రాయపడ్డారు. గవర్నమెంట్ ఉద్యోగాల కల్పనలోనైతే నేమి, ఎన్నికల ప్రచారంలో ఇచ్చినటువంటి హామీలు నైతేనేమీ ఏ ఒక్కటి కూడా చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం అమలు చేయలేదని , ఇచ్చిన హామీలను నెరవేర్చని కారణంగా పూర్తి వ్యతిరేకతతో ప్రజలు ఉన్నారని,ప్రస్తుతం ఉన్న విధానాలను గమనిస్తే టిడిపి జనసేన బీజేపీ ఇతర చిన్నా చితకా పార్టీలు మొత్తం ప్రస్తుత వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు అవగతం అవుతుందన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.ఈ పరిస్థితులలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి బహుజనుల ఆధ్వర్యంలో ఏర్పడబోవు నూతన రాజకీయ పార్టీ ఆలోచనలు మన ఆశయాలను ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ అభ్యుదయవాదులు బహుజనులు గడపగడపకు తీసుకువెళ్లగలిగితే పార్స్ ఆశయాలు నచ్చిన వారిని సభ్యులుగా చేర్పించి ముందుకు సాగితే రాబోయే ఎన్నికలలో బీసీ ముఖ్యమంత్రి ఆశయాన్ని నెరవేర్చవచ్చని మెజారిటీ సభ్యులు తెలిపారు .పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆశయాలను నిబద్ధమైన ప్రతి ఒక్క బహుజనునిని సభ్యులు గా చేరేలా కృషి చేయాలని సభ్యులందరు ఏక అభిప్రాయానికి వచ్చారు. కనీసం వంద బహుజన కులాలు తక్కువ కాకుండా ఒక్కొక్క కులం నుండి కనీసం ఒకరిని రాష్ట్ర వ్యాప్తంగా స్టీరింగ్ కమిటీలోకి తీసుకుంటే అత్యధిక కులాలను స్టీరింగ్ కమిటీలో భాగస్వామ్యం కలిగించినట్లు అవుతుందని,తాను ఒక పెద్ద నాయకుడిని కావాలి అనే దృఢమైన కోరిక ఉన్న ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు సమకూర్చే విషయంలో కృషి చేయాలని ఆ విధంగా ప్రయత్నం చేస్తూ ఒక ఆశయంతో ప్రయాణం చేస్తే ఆకాశమంత ఎత్తుకు ఎదగవచ్చని నేషనల్ కన్వీనర్ డాక్టర్ శివ భాగ్య రావు ఆశాభావం వ్యక్త పరిచారు .పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో నూతన రాజకీయ పార్టీ పేరు ప్రకటించక ముందే సభ్యత్వ నమోదు కార్యక్రమం చాలా చురుకుగా సాగుతుందని ఇది భవిష్యత్తుకు శుభ పరిణామం అని ఆయన తెలిపారు. పార్టీ పేరు ప్రకటించే సమయానికి పదిలక్షల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ఆంధ్ర రాష్ట్ర నలుమూలల నుండి నాయకులు సభ్యులు విరివిగా పాల్గొనేలా చేయాలని పిలుపునిచ్చారు .డబ్బు ఆశతో స్వార్థ ప్రయోజనాల కోసం ఈ కొత్తగా పెట్టబోయే పార్టీలో ప్రయాణం చేయవద్దని హితవు పలికారు. వచ్చేనెల మొదటివారం మొదలుకొని శ్రీకాకుళం జిల్లా నుంచి వీలైనంత త్వరలో అన్ని కమిటీలు పూర్తిచేసి నియోజకవర్గాలలో అత్యధిక జనాభా గలిగిన కులాలకు సంబంధించిన అభ్యర్థులను అత్యధిక సభ్యత్వ నమోదు చేయించేలా పార్టీ ఆశయాలను బహుజన ప్రజల గడపగడపకు చేర్చాలని, ఆ ప్రయత్నంలో మిగతా బహుజన కులాలు సహాయ సహకారాలు అందించాలని ఆ విధంగా ముందుకు సాగాలి అని శివభాగ్యారావు అన్నారు. అంతేకాక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్లు చిన్న రాష్ట్రాల తోనే అభివృద్ధి సాధ్యం అనే నినాదానికి తమ నూతన రాజకీయ పార్టీ సానుకూలం అని భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ ను ఉత్తర ఆంధ్ర, కోస్తా ఆంధ్ర, రాయలసీమ రాష్ట్రాలుగా ఏర్పాటు చేయాలని మా నినాదం అని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ అభ్యర్థుల గెలుపు ఎలా సాధ్యమవుతుంది తెలిపే విధంగా ఓటు ఒక ఆయుధం అనే విషయాన్ని మనం ఎలా ఆచరించాలని,ఇలా ఇంకా ఎన్నో విషయాలపై కూలంకశంగా ఈ సమావేశంలో చర్చించారు చర్చ.

**పార్లమెంటరీ కమిటీల విషయం మేనిఫెస్టో సభ్యత్వ నమోదు అన్ని విషయాలలో రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలని, బహుజన రాజ్యాధికారం తక్కువ కాలవ్యవధి లోనే సాధించగలమని, అది కూడా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ఏర్పడబోవు నూతన రాజకీయ పార్టీ ద్వారానే సాధ్యపడుతుంది అని ప్రతి ఒక్క సభ్యుడు క్రమశిక్షణతో ఏకాగ్రతతో త్రికరణ శుద్ధితో పని చేయాలి అని 85 సంవత్సరాలు దాటిన వయసులో కూడా ఇంకా బ్రతికే ఉన్నాను అంటే బహుజన రాజ్యాధికారం చూసిన తరువాతే చనిపోవాలని ఉందని స్టీరింగ్ కమిటీ చైర్మన్ సూర్య బలిజ కులానికి చెందిన దాసరి కేశవులు భావోద్వేగ ప్రసంగం చేశారు. అదేవిధంగా ఆయా నియోజకవర్గాలకు సంబంధించి స్టీరింగ్ కమిటీకి జనాభా ప్రకారం ఎక్కువ ఉన్న బహుజన కులాల నుండి సభ్యులను నియమించడం జరుగుతుందని ఆవిధంగా స్టీరింగ్ కమిటీని బలోపేతం చేయడం జరుగుతుందన్నారు.**

**విజయ ఇన్స్టిట్యూషన్స్ అధినేత, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ ప్రెసిడెంట్ తట్టి అర్జున్ రావు యాదవ్ మాట్లాడుతూ....**

**రాబోవు ఎన్నికలలోనే మనం విజయం సాధించి తీరుతామని పూర్తి నమ్మకం ఉందని అది కూడా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ఏర్పడే నూతన రాజకీయ పార్టీ ద్వారానే విజయం సాధిస్తుందని పూర్తి నమ్మకంతో ఉన్నానని అన్నారు. మన ఆశయాలకు ఆలోచనలకు తధాస్తు దేవతలు కూడా ఆశీర్వాదం అందిస్తారని, ఆది మనకు అదనపు బలమని,బహుజన రాజ్యాధికారం బీసీ ముఖ్యమంత్రి నినాదంతో త్వరలోనే సాధిస్తామని నినదించారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజకవర్గంలో అక్కడ ఉన్న కులాల ఆదిక్యతను బట్టి వారికి అసెంబ్లీ టికెట్ ఇచ్చి మిగతా కులాలు అన్ని ఆ వ్యక్తికి మద్దతు ఇచ్చి అతని గెలుపుకి దోహదపడాలని, ప్రతి ఒక్క బహుజన కులానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అభ్యుదయవాదులు, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆశయాలు నచ్చి కొత్త పార్టీ మేనిఫెస్టో మీద నమ్మకం కలిగిన అగ్రకులాల్లో ఉన్నవారు సైతం సహకారాలు అందించి ఆ నియోజకవర్గంలో నూతన రాజకీయ పార్టీ ప్రకటించిన అభ్యర్థిని గెలిపించాల్సిన బాధ్యత బహుజనులైన మనందరిపై ఉందని నొక్కివక్కాణించారు. ఎప్పుడైతే మన పార్టీ ప్రకటన పార్టీ గుర్తు గురించి బహిరంగ పరిచామో ఆశయాలు నచ్చిన ప్రతి ఒక్క బహుజన వాది పార్టీ సభ్యులుగా చేరతారని,అతి తక్కువ కాలంలో మనం ఆశించిన దానికన్నా ఎక్కువ మందిని సభ్యులను జాయిన్ చేసుకోవచ్చని,ఆ విధంగా రాజ్యాధికార సాధన సులభ సాధ్యమవుతుందని తట్టి అర్జున్ రావు యాదవ్ అన్నారు. ప్రస్తుతము ఉన్న రాజకీయాల్లో అందరూ డబ్బుతోనే రాజ్యాధికారం సాధిస్తున్నారని మన పార్టీ ఓటు విలువ తెలియజేసి జన బలంతో రాజ్యాధికారం సాధించి అద్భుత పాలన అందిస్తామని అన్నారు.**

మైనారిటీ నాయకులు ఎస్ కే కరీముల్లా మాట్లాడుతూ....

దేశంలో బిజెపీ అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లింలపై దాడులు, హత్యలు పెరిగాయి ఎన్నో ఘోరాలు జరుగుతున్నాయి అని అన్నింటినీ ఎదుర్కోవాలి అంటే పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ఏర్పడబోతున్న నూతన రాజకీయ పార్టీ ఆంధ్ర రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది అని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వక్ఫ భూములన్నిటిపై విచారణ చేసి ఆ భూములు ముస్లింల అభివృద్ధికి ఉపయోగించేలా చూస్తామన్నారు. అలాగే దళిత క్రైస్తవులు, ఎస్సీ ఎస్టీ లపై కూడా ఘోరాలు, దౌర్జన్యాలు హత్యలు మానభంగాలు బాగా పెరిగాయని వీటన్నిటి నుండి రక్షణ కల్పించాలి అంటే మన బహుజన రాజ్యాధికారం వచ్చి తీరాలి అని పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ కె రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుండి వివిధ కమిటీల సభ్యులు అసెంబ్లీ,పార్లమెంట్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులను జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలి: పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్



ప్రజాపాలన, స్పెషల్ కరస్పాండెంట్ : ప్రతి పాఠశాల నుండి కనీసం ప్రతిభ గల ఇద్దరి విద్యార్థులను గుర్తించి జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని పాఠశాల విద్యాశాఖ కమీషనర్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎస్.సురేష్ కుమార్ అన్నారు. శనివారం సమగ్ర శిక్షా రాష్ట్ర కార్యాలయంలో అండర్ 14,17,19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల స్కూల్ గేమ్స్ సెక్రటరీలతో వర్క్ షాపు, కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలకు క్రీడాసామగ్రి అందిస్తున్నామని, ప్రతి నెలా నిర్వహించే స్కూల్ కాంప్లెక్సులో క్రీడాసామగ్రి వినియోగంపై అవగాహన కల్పించాలని అన్నారు. స్కూల్ కాంప్లెక్సు పరిధిలో పీఈటీలు లేని పాఠశాలల్లో స్థానిక ఉపాధ్యాయున్ని గుర్తించి విద్యార్థుల్లో క్రీడలు ప్రోత్సహించేలా బాధ్యతలు అప్పగించాలి. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్య పాఠశాలలు 'ఫిట్ ఇండియా' యాప్ లో రిజిస్ట్రేషన్ చేసి, దానికి సంబంధించి క్విజ్, ఖేలో ఇండియా, క్విట్ ఇండియా ప్రతిజ్ఞ తదితర కార్యక్రమాల్లో పాల్గొని, వాటికి సంబంధించిన సమాచారాన్ని తప్పకుండా అప్ లోడ్ చేయాలన్నారు. రాష్ట్రంలో ఎప్పుడూ జరగని విధంగా 'స్కూల్ స్పోర్ట్స్ కాంప్లెక్సు' లు జరుగుతున్నాయి, కాబట్టి ఆ సమావేశాల్లో వ్యాయామోపాధ్యాయులు విధిగా పాల్గొని, తమ పాఠశాల ఔన్నత్యాన్ని, క్రీడాభివృద్ధిని పాలుపంచుకోవాలన్నారు.ఇప్పటివరకు 12 జిల్లాల్లో పాఠశాలలకు క్రీడాసామగ్రి అందించామని, మిగిలిన జిల్లాలకు అక్టోబరు 16 లోపు ప్రణాళిక ప్రకారం అందిస్తామని సమగ్ర శిక్ష ఏఎస్పీడీ డా. కె.వి.శ్రీనివాసులురెడ్డి గారు అన్నారు. సీనియర్ సెకండరీ పాఠశాలలకు 17 ఐటమ్స్, ప్రాథమికోన్నత పాఠశాలలకు 14 ఐటమ్స్, ప్రాథమిక పాఠశాలకు 9, ఉన్నత పాఠశాలకు 17 ఐటమ్స్ చొప్పున వాలీబాల్, నెట్, త్రో బాల్, నెట్, హ్యాండ్ బాల్, టెన్నికాయిట్, యోగా మ్యాట్లు, ఫుట్ బాల్, షార్ట్ పుట్ వంటి క్రీడాసామగ్రి వయసుకు తగినట్లు అందిస్తున్నామన్నారు.ఈ సమావేశంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీమతి పి.పార్వతి గారు, సమగ్ర శిక్షా ఏఎస్పీడీ డా. కె.వి.శ్రీనివాసులురెడ్డి గారు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి జి.భానుమూర్తిరాజు గారు తదితరులు పాల్గొన్నారు.

## మన విద్యార్థులు ఐక్యరాజ్యసమితికి వెళ్లడం రాష్ట్రానికే గర్వకారణం: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



ప్రజాపాలన, స్పెషల్ కరస్పాండెంట్ : పదో తరగతి ఫలితాల్లో టాపర్స్ గా నిలిచిన ప్రభుత్వ విద్యార్థులే ఐక్యరాజ్యసమితికి వెళ్లడం జరిగింది. ఇది రాష్ట్రానికే గర్వకారణమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో చేపట్టిన విప్లవాత్మక సంస్కరణలు, మార్పులతో ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యాప్రమాణాలు పెరిగాయని అధునాతన వసతులు, డిజిటల్ విద్యా బోధన తదితర అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తద్వారా మెరుగైన విద్యార్థులుగా తీర్చిదిద్ది ప్రపంచంతో పోటీ పడేలా చేస్తోందన్నారు. డిసెంబర్ 21న 8వ తరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌ల పంపిణీ చేపడతామని స్పష్టం చేశారు. 8,9,10 తరగతుల మ్యాథ్స్, సైన్స్ పాఠ్యాంశ పుస్తకాల మార్పుపై ఆలోచన చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అవసరమైన మేరకు టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నామని, సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్ కు అనుగుణంగా నియామకాలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో టీచర్ పోస్టుల ఖాళీల భర్తీపై కూడా త్వరలోనే చర్చించి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా అవినీతికి తావు లేకుండా చిత్తశుద్ధితో పని చేస్తోందని ఎక్కడా, ఏ విధంగా అవకతవకలు జరిగినట్లు తెలిసినా, ఏ మాత్రం నిర్లక్ష్యం చూపకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి కార్యక్రమాలపై చర్యలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. సీమెన్స్ కంపెనీ గుజరాత్‌లో ఒప్పందం చేసుకుని, స్కిల్ డెవలప్‌మెంట్ యాక్టివిటీ చేసిందని, అందుకు చాలా తక్కువ పెట్టుబడి పెట్టారని ఆయన అన్నారు. అక్కడ సాఫ్ట్ వేర్ ఇచ్చి పిల్లలకు శిక్షణ కూడా ఇచ్చారని చెప్పారు. సీపీఎస్ విధానంతో ప్రభుత్వంపై ఆర్థిక భారం ఎక్కువ అవుతుందన్న నేపథ్యంలో, కేంద్రం కూడా ఒప్పుకోవడం లేదు కాబట్టి జీపీఎస్ తీసుకురావడం జరిగిందని అన్నారు. ఉద్యోగులందరూ దీనిపై సహృదయంతో ఆలోచన చేసి ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి బొత్స సత్యనారాయణ కోరారు.

## నేరస్థులకు అధికారం.. న్యాయానికి సంకెళ్లు...



నూజివీడు, సెప్టెంబర్ 23, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు మండలం బత్తులవారి గూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు వినూత్న రీతిలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. నాయకుల చేతులకు సంకెళ్లు వేసుకొని, మహిళా నాయకులు కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసన వ్యక్తం చేశారు. "నేరస్థులకు అధికారం.. న్యాయానికి సంకెళ్లు" అనే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్ పాలన కొనసాగుతోందన్నారు. జోహార్ ఎన్టీఆర్, జై చంద్రబాబు, జై జై లోకేష్ అని టిడిపి శ్రేణులు నినాదించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు ముసునూరు రాజా, టిడిపి నాయకులు నూతక్కి వేణుగోపాలరావు లు మాట్లాడుతూ న్యాయానికి సంకెళ్లు....నేరస్థులకు అధికారం, సైకో జగన్ పాలనలో కొనసాగుతుందన్నారు. దేశంలో అవినీతి ఎరుగని గొప్ప నాయకునిగా అందరి మన్ననలు పొందిన చంద్రబాబుపై అవినీతి ముద్ర వేసి అక్రమంగా జైల్లో పెట్టారని అన్నారు. సుప్రీం కోర్టు నుండి కడిగిన ముత్యాల బయటకు వస్తారని, 2024 సాధారణ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజల మద్దతుతో భారీ మెజారిటీతో టిడిపి అధికారంలోకి వస్తుందని, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరి తనిఖీలు చేస్తుండగా ప్రభుత్వ వైన్స్ షాపులలోనే రెండు లక్షల రూపాయల అమ్మకాలకు గాను 700 రూపాయలకు మాత్రమే రసీదులు అందించటం దారుణమన్నారు. మిగిలిన లక్షలాది రూపాయలు జగన్ ఖాతాలోకి వెళు తున్నాయన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దోచేస్తున్న జగన్ సింగిల్ టైం సీఎంగా ఇక ఇంటికి వెళ్ళక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బత్తులవారి గూడెం సర్పంచ్ ముసునూరు లక్ష్మీకాంతం, టిడిపి నాయకులు చింతా శ్రీనివాస రావు, మందాడ తిరుపతిరావు, చిమ్మట శ్రీనివాసరావు, శివపార్వతి, సావిత్రి, పాల్గొన్నారు.

## సమాజానికి దిక్సూచిలా సెక్స్ వర్కర్స్ పిల్లలు రూపు దిద్దుకునేందుకు ప్రభుత్వం కృషి




విజయవాడ, సెప్టెంబర్ 23 : రాష్ట్రంలో అందరి బాలల వలే ఎటువంటి వివక్షకు గురికాకుండా అందరి వలె ఉన్నత విద్యని పొందుతూ సమాజానికి దిక్సూచిలా సెక్స్ వర్కర్స్ పిల్లలు రూపు దిద్దుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఏపీ స్టేట్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ చైర్ పర్సన్ కేసరి అప్పారావు హామీ ఇచ్చారు. శనివారం హోటల్ స్వర్ణ ప్యాలస్ లో హెల్ప్ సంస్థ మరియు రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సంయుక్తంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి వర్క్ షాప్ నందు సెక్స్ వర్కర్స్ తో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు , బాధిత మహిళలు సుమారు 50 మంది సభ్యులు పాల్గొన్నారు.సెక్స్ వృత్తిలో బాధితుల పిల్లలు సెక్స్ వృత్తిలోకి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఈ పరిస్థితులను సమీక్షించేందుకు హెల్ప్ మరియు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సహకారంతో రెండవ తరం పిల్లలపై సర్వే చేపడుతున్నట్లు వెల్లడించారు.ఈ నివేదిక వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సెక్స్ వర్కర్ల పిల్లలకి ప్రభుత్వ పథకాలు అన్ని అందేలా చూస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో లక్ష 30 వేల మంది వ్యభిచారంలో మగ్గుతున్నారని ఇందులో ఎక్కువ శాతం బలహీన వర్గాలకు చెందిన వారు ఎక్కువగా ఉన్నారని అంటూ బాల్యవివాహాలు, గృహహింస, వివక్షత రకరకాల సమస్యల నుంచి వచ్చిన మహిళలే ఎక్కువగా ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు

రెండవ తరం వారిని సెక్స్ వృత్తి లోకి రాకుండా అక్రమ రవాణాకి గురి కాకుండా రక్షిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బాలల హక్కుల కమిషన్ ఛైర్పర్సన్ కేశలి అప్పారావు తో పాటు సభ్యులు ఆదిలక్ష్మి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ ఇన్చార్జి అయిన సరస్వతి అయ్యర్, హెల్ప్ సంస్థ కార్యదర్శి రామ్మోహన్ నిమ్మరాజు, విముక్తి అధ్యక్షులు అపూర్వ, బాలల హక్కుల కమిషన్ పూర్వ సభ్యులు వి. కృష్ణ కుమార్ పాల్గొన్నారు

## మోకాళ్ళపై వెంకన్న కొండెక్కిన చంద్రబాబు అభిమాని



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. తమ అది నాయకుడు చంద్రబాబును కక్ష సాధింపు చర్యలో భాగంగానే అన్యాయంగా అరెస్ట్ చేశారని, మా నాయకుడిని వెంటనే విడుదల చేయాలని తంటికొండ దేవస్థానమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కొండపైకి మోకాళ్ళపై ఎక్కిన తంటికొండ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగం వెంకటపతి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జగ్గంపేట మాజీ శాసనసభులు జ్యోతుల నెహ్రూ. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు కు నిరసనగా వినూత్నంగా చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో శారీరక శ్రమ కష్టంతో కూడుకున్నదని తెలిసినా వెంకటపతి ఈ కార్యక్రమం సంపూర్ణంగా విజయవంతం చేశాడని వెంకటపతి తో పాటు, నాయకులను, కార్యకర్తలను నెహ్రూ అభినందించారు. తంటకొండ వెంకన్న సన్నిధి ఎంతో పవిత్రమైనదని కోరిన కోరికలు తీర్చే కలియుగ దైవంగా పేరుగాంచిన దేవస్థానం తంటికొండ దేవస్థానమని తెలిపారు. ఈ వైసీపీ అరాచక, నియంత, రాక్షస పాలన నుండి రాక్షస పాలన నుండి రాష్ట్ర ప్రజలను కాపాడాలని జరిగిందని నెహ్రూ తెలిపారు.నాగం వెంకటపతి మాట్లాడుతూ... జ్యోతుల నెహ్రూ ప్రతీ కార్యకర్తకు కొండంత అండని, నెహ్రూ ప్రోత్సాహంతో ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేపడతామని, త్వరలోనే చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటపడతాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, బదిరెడ్డి అచ్చన్న దొర, అడపా భరత్ బాబు, పాలూరి బోసి బాబు,ఈది అశోక్,నలమహారాజు, పోసిన ప్రసాద్, మలిరెడ్డి సిరి,బదిరెడ్డి రవి,ఉంగరాల గణేష్,నారా ప్రసాద్,ఇదుదల అర్జునరావు,పురంశెట్టి శివాజీ,గుండా శివప్రసాద్,గళ్ళ కృష్ణ,కోనా శివ నాయుడు, ఎస్ బాబు,నారాయణ కుమార్,గంగాధర్, బాలాజీ,చిట్టిబాబు, వీరబాబు,పెదసూరిబాబు, శ్రీధర్,రాజీవ్, శ్రీనివాన్,రాంబాబు, రాజు, సింగరయ్య, సత్యనారాయణ,చల్లా రాజ్యలక్ష్మి,సురేష్,దొరబాబు,సత్యనారాయణ,రాజు, నూకరాజు,వీరయ్య దొర,శ్రీను,పెంటరాజు,నరేంద్ర,పాపారావు, వెంకటిపతి, అరవాలరాజు, హరీష్,రాఘవులుతదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ అండర్-17 రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలు

### జి.ప.ఉన్నత పాఠశాల శేకూరు విద్యార్థులు 6 గురు ఎంపిక



శేకూరు :- రాష్ట్ర స్దాయి హ్యాండ్ బాల్ పోటీలకు చేబ్రోలు మండలం శేకూరు జి.ప.ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్దులు జి.లుధియా,టి.లిఖిత, యం.సాయి దుర్గ,టి.స్మైలీ,బి.రాజేశ్వరి, బి.గోపయ్య స్వామి లు ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీ కె.సత్యనారాయణ ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీ వి.వి.డి కిషోర్, లు ఒక ప్రకటన లో చెప్పారు. గుంటూరు జిల్లా హ్యాండ్ బాల్ బాలబాలికల జట్లు ఎంపిక చేబ్రోలు మండలం నారా కోడూరు ఉన్నత పాఠశాల లో ఈ నెల 22న జరిగాయి. జిల్లా స్దాయిలో అనేక మంది పోటీలో పాల్గొనగా మన పాఠశాల విద్యార్థులు 6 గురు ఎంపిక కావుడం మనకు గర్వకారణం అని పాఠశాల చైర్మన్ శ్రీ యం.గోపీ అన్నారు. ఎంపిక కాబడిన విద్యార్థులు ఈ నెల 29 నుండి అక్టోబర్1 వరకు తెనాలి ఎ.యస్.ఎన్. స్టేడియంలో జరుగు రాష్ట్ర స్దాయి పోటీలో జిల్లా జట్టు తరుపున పాల్గొంటారని పి.డి.కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల లో ఏర్పాటు చేసిన అభినంద కార్యక్రమం లో ఉపాధ్యాయులు బి.ముత్యాల రావు,మేకల సుబ్బారావు, ఎ.నరేంద్ర, తదితర ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందనలు తెలియజేసారు.

# మచిలీపట్నం వైభవం, చారిత్రాత్మక నేపథ్యం ఎంతో అపురూపం

## జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు





మచిలీపట్నం సెప్టెంబర్ 23 ప్రజాపాలన :మచిలీపట్నం వైభవం, చారిత్రాత్మక నేపథ్యం ఎంతో అపురూపమని అటువంటి వారసత్వ సంపదను భవిష్యత్ తరాల కోసం సంరక్షించాల్సిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ప్రకటించారు. శనివారం ఉదయం పట్టణ పరిధిలో చారిత్రాత్మక నేపథ్యం ఉండి వారసత్వ సంపదగా గుర్తించదగ్గ ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పర్యాటక అభివృద్ధికి దోహదపడగల ప్రదేశాలను ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా, పర్యాటక శాఖ, రెవెన్యూ, మునిసిపల్ తదితర అధికారులతో కలిసి మచిలీపట్నంలోని ఇరవై కు పైగా చారిత్రక నేపథ్యమున్న ప్రాంతాలను సందర్శించారు.తొలుత ఆయన బందరు కోటలో శిధిలమైన నిజాం ఆసుపత్రి, నాటి జిల్లా జైలు.. ఆ సమీపంలోనే ఉన్న డచ్ ఫోర్ట్, ఆయుధగారము, బెల్ టవర్, నాటి ఈస్ట్ ఇండియా కంపెనీ వారి కోసం నిర్మించబడి ఉప్పెనలు కూలిపోయిన సెయింట్ జాన్ చర్చి, ఇనుప గ్రిల్ రక్షణగా నిర్మించబడిన ప్రహరీ లోపల ఖాళీ స్థలం, నాటి మొగల్ చక్రవర్తి షాజహాన్, యువరాజు నూర్ జహెూమ్ 16వ శతాబ్దంలో విడిది చేసిన ప్రాంతం, ఈ సమీపంలోనే 250 సంవత్సరాల క్రితం నాటి యూరోపియన్స్ ద్వారా నిర్వహించబడే గన్‌పౌడర్ నిల్వ చేసేందుకు పిరమిడ్ మాదిరిగా ఉన్న పెద్ద పురాతన ఆయుధగారం, అదేవిధంగా భారీ చేప కన్ను, దాని శరీర ఎముకలతో నిర్మించబడిన శిధిలమైన కోట ప్రాంతం, రోమన్ క్యాథలిక్ మిషన్ పురాతన ఖనన భూమి, అదే ప్రాంగణంలో 1864 నవంబర్ ఒకటవ తేదీన సంభవించిన భారీ ఉప్పెనలో నాటి మచిలీపట్నం జనాభా 62,000 కాగా 30 వేల మంది ప్రజలు తమకేమీ జరుగుతుందో తెలియని స్థితిలో చనిపోయారు వారి జ్ఞాపకార్థం వారి ఆత్మ శాంతి కోసం నాడు ఉపద్రవంలో తమ కుటుంబాన్ని కోల్పోయిన ఒక ఆంగ్లేయ అధికారి నిర్మించిన స్మారక చిహ్నం, ఆంగ్లేయుల కాలంలో నిర్మించిన రైల్వే ట్రాక్ శిథిలాలు, బ్రిటిష్ పాలనలో నీటిపారుదల ఉద్యోగుల క్వార్టర్స్, పోర్ట్ వర్క్‌షాప్‌లు, ఓడల ద్వారా సరుకు రవాణా చేసినందుకు నిల్వచేసే గోడౌన్లు, నాటి బందరు కాలువ ఫెర్రీ నుంచి పడవలు తిరిగిన ప్రాంతం, 1843లో రాబర్ట్ టర్లింగ్ టన్ నోబుల్ చేత స్థాపించబడిన నోబుల్ హైస్కూల్, మాచవరం లోని డచ్ దేశస్థుల బరియల్ గ్రౌండ్ (డచ్ సెమీట్రీ ) అలాగే, 220 సంవత్సరాల క్రితం నాటి మచిలీపట్నం తాజ్ మహల్ గా పిలవబడే సెయింట్ మేరీస్ చర్చ్ ఇక్కడే మేరీ అరబెల్ల మృత శరీరాన్ని లేపనాలను పూసి గాజు పెట్టిలో భద్రపరిచి భూగృహంలో ఆమె ప్రేమికుడు, నాటి ఆంగ్లేయ సైనిక అధికారి మేజర్ జనరల్ జాన్ పీటర్ చేత దాచబడిన మమ్మీ ఈ చర్చి లోపల నేటికీ భద్రంగా ఉంది.

ఈ ప్రాంతాలను స్వయంగా సందర్శించిన కలెక్టర్ ఈ సందర్భంగా ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఏ రోజైతే చారిత్రాత్మక సంపదను సంరక్షించుకుంటామో, ఆ పునాదులపైనే మన గౌరవం ఆధారపడి ఉంటుందని భవిష్యత్ తరాలకు తమ జన్మభూమి నేపథ్యం తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. బందరులో ఇప్పటికే పురాతన పేర్లు చరిత్రను గుర్తుచేస్తున్నాయిన్నారు. మచిలీపట్నంలోని అనేక ప్రాంతాలు డచ్, ఫ్రెంచ్,ఇంగ్లీష్, నిజాం నవాబుల పేర్లు ఉండడం గమనార్హం అన్నారు అలాగే పట్టణంలో అనేక స్మారక చిహ్నాలు చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. కలెక్టరేట్, కలెక్టర్ బంగ్లా వంటి కొన్ని ప్రదేశాలను మాత్రమే హెరిటేజ్ స్టేటస్ ఇస్తూ ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ గుర్తింపు ఇచ్చే ప్రయత్నం చేసిందని అయితే ఎంతో అమూల్యమైన చారిత్రాత్మక నేపథ్యం ఉన్న పలు ప్రాంతాలకు వారసత్వ ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా తాను సూచించినట్లు, అటువంటి చారిత్రక నేపథ్యం ఉన్న ప్రాంతాలకు సంబంధిత అధికారులను వెంటపెట్టుకొని చూపించినట్లు, త్వరలోనే పురాతత్వ శాఖ గుర్తింపు లభించనున్నట్లు కలెక్టర్ పి రాజబాబు తెలిపారు. ఎప్పుడైతే ప్రాముఖ్యత గల ప్రదేశాలను వారసత్వ సంపదగా ప్రకటించిన తర్వాత వాటినన్నిటిని సంరక్షించడం జరుగుతుందన్నారు. ఎంతో చారిత్రక నేపథ్యం ముడిపడి ఉన్న మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని టూరిస్టులు మచిలీపట్నం వచ్చి ఈ పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు తగిన ఏర్పాట్లు రూపొందించనున్నట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు ఒకటి రెండు రోజులు ఈ ప్రాంతాల్లో బస చేసేందుకు అనువుగా, ఒకరోజులో ఎన్ని పర్యటక ప్రాంతాలను సందర్శించవచ్చు రెండు రోజుల వ్యవధిలో ఇంకెన్ని ప్రాంతాలను చూడవచ్చు అనేది ప్లాన్ చేస్తూ ఒక సర్క్యూట్ డిజైన్ చేయాలని పర్యాటక శాఖకు తాను తెలియజేసినట్లు కలెక్టర్ పి. రాజాబాబు తెలిపారు ఈ సందర్భ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ ప్రముఖ చరిత్రకారులు మహమ్మద్ సిలార్, ఆర్కియాలజీ కన్జర్వేషన్ అసిస్టెంట్ నాగేంద్ర కుమార్, జిల్లా పర్యాటక శాఖ జిల్లా మేనేజర్ రామ్ లక్ష్మణ్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఫణి ధూర్జటి, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ చంద్రయ్య, తహసిల్దార్ శ్రీవిద్య, ఆర్ ఐ యాకూబ్, బందరు కోట కార్పొరేటర్ తిరుమలశెట్టి ప్రసాద్, 12 వ వార్డు ఇంచార్జ్ బందెల థామస్ నోబుల్ , నోబుల్ కళాశాల ప్రిన్సిపల్ జాన్ ఎర్నెస్ట్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లు పార్లమెంటులో ఆమోదించినందుకు కృతజ్ఞతలు

## ఒమ్మి బిందుమాధవి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :భారత పార్లమెంటులో మహిళల కు 33.33% చట్ట సభలు అంటే పార్లమెంట్ సభ్యులుగా, శాసన సభ్యులుగా ఎన్నిక అవ్వడానికి రిజర్వేషన్ కల్పించే మహిళా బిల్లును ఆమోదించినందుకు నరేంద్రమోదీ గారికి, దానికి మద్దతునిచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి గారికి, రాష్ట్ర పార్లమెంట్ సభ్యులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేసారు. అలాగే జిల్లా పరిషత్ ద్వారా కూడా కృతజ్ఞతలు తెలియజేయాలని కోరారు, సమావేశంలో సభ్యులు అందరూ బల్లలు చరిచి, హర్షధ్వారాల ద్వారా కృతజ్ఞతలు తెలియజేసారు.

మండలంలో పలు సమస్యలు జిల్లా పరిషత్ దృష్టికి - ఒమ్మి బిందుమాధవి రఘురామ్

జగ్గంపేట మండలంలో పలు ప్రజా అవసరాలు, సమస్యలు ఈరోజు జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ దృష్టికి తీసుకు వెళ్ళినట్టు జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి రఘురామ్ అన్నారు. ఈరోజు కాకినాడ జిల్లా ప్రజా పరిషత్ లో చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ గారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండలంలో రాజపూడి గ్రామంలోని, జగ్గంపేట జగనన్న కాలనీలో జలజీవన్ మిషన్ పథకంలో పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు. మండలంలో పంచాయితీ రాజ్ రోడ్లు మరమ్మత్తులు చేయాలని కోరారు.జగనన్న కాలనీలో నూతనంగా నిర్మించుకునే వారికి అవకాశం కల్పిస్తూ,లోన్స్ మంజూరు చేయాలని కోరడం జరిగింది.జగనన్న కాలనీలో రోడ్స్ వేయాలని కోరడం జరిగింది, జగ్గంపేట ప్రభుత్వ సి హెచ్ సి లో స్కానింగ్ మిషన్ 8 నెలలకు పైగా పనిచేయడం లేదని పేదలు ఇబ్బంది పడుతున్నారని,ఆర్థికంగా నష్టపోతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సి హెచ్ సి లో కనీసం ఫాన్స్ లేక ఇబ్బంది పడుతున్నారని, స్లాబ్ లీక్ అయి కరంటు షార్ట్ సర్క్యూట్ అవుతుందని తెలియజేసి, స్టాండ్ ఫాన్స్, వాల్ ఫ్యాన్స్ ఏర్పాటు చేయాలని కోరారు. జగ్గంపేట పట్టణం ముంపుకు గురౌతుందని, దానికి కారణమైన వీరమ్మ చెరువు కాలువ పూడిక తీసి,కాలువకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయాలని,కాలువ మీద వెడల్పు తగ్గించి నిర్మించిన డ్రైన్ తొలగించాలని కోరారు.రాజపూడి - మన్యంవారిపాలెం రోడ్డుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారు. పెద్దాపురం - జె తిమ్మాపురం రోడ్డు అద్వాన్న స్థితిని, సామర్లకోట - కాకినాడ రోడ్డు అద్వన్న స్థితిని సభకు తెలియజేసి త్వరితగతిన పనులు ప్రారంభించాలని కోరారు. రామవరం నుండి రాజుపాలెం రోడ్డు త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాల వద్ద ఉపాధి హామీ పథకం ద్వారా తుప్పలు కొట్టించి శుభ్రం చేయించాలని కోరారు.

# బాబుతోనే మేమంతా.. చంద్ర బాబు అరెస్టు పై నిరసనలు




పల్నాడు జిల్లా. నరసరావుపేట .సెప్టెంబర్ 23 (ప్రజా పాలన ప్రతినిధి): టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి అరెస్టును నిరసిస్తూ 11 రోజు శుక్రవారం పార్టీ శ్రేణులు, అభిమానులు నియోజకవర్గ వ్యాప్తంగా నిరసనలు కొనసాగించారు.వైసీపీ ప్రభుత్వం కుట్రలు పన్నింది. చంద్రబాబు పై అవినీతి బురద చల్లే ప్రయత్నం చేసింది.కక్ష పూరితంగా వ్యవహరించింది.ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు.తెలుగుదేశం శ్రేణులంతా చంద్రబాబుతోనే ఉంటారు.అక్రమ అరెస్ట్‌లు ఉపసంహరించుకునే వరకు పోరాటం చేస్తారు' అంటూ ఆ పార్టీ నాయకులు నరసరావుపేట మాజీ కౌన్సిలర్లు,వార్డ్ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు దీక్ష పూనారు. నరసరావుపేట నియోజకవర్గ పరిశీలకులు,ఆర్గనైజింగ్ కార్యదర్శి మన్నవ మోహన్ కృష్ణ మద్దతు ప్రకటించారు. సాయంత్రం నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. అంతిమంగా న్యాయమే గెలుస్తుందన్నారు.మంచిముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారంటూ మోహన్ కృష్ణ పేర్కొన్నారు. నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కక్షపూరిత చర్యలను ప్రజలంతా తిప్పికొడతారని డా??చదలవాడ స్పష్టం చేశారు.కక్ష పూరితంగా వ్యవహరిస్తున్న వైసీపీ ప్రభుత్వం పతనం ఖాయమన్నారు. అసెంబ్లీలో టీడీపీ సభ్యుల పై వైసీపీ మంత్రులు,ఎమ్మెల్యేలు దూషణలు, దౌర్జన్యాలు, దాడులకు పాల్పడటం దారుణమన్నారు.సభలోని విషయాలు బయటకు రానివ్వకుండా తమ అధీనంలో పెట్టుకోవడం సిగ్గుచేటన్నారు. శాసనసభ సమావేశాలు వైసీపీ సమావేశాలుగా మారాయని ఎద్దేవా చేశారు.చంద్ర బాబు పై మోపిన కేసులు ఏవీ నిలబడవన్నారు. కక్షపూరితంగానే చంద్ర బాబును జ్యుడీషియల్ కస్టడీకి తీసుకున్నారన్నారు.సాంకేతిక కారణాల వల్ల హైకోర్టులో చంద్రబాబు పిటిషన్‌ను తిరస్కరించినా సుప్రీం కోర్టులో న్యాయం జరుగుతుందన్న ఆశాభావాన్ని డా.చదలవాడ వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గట్టుపల్లి సత్యనారాయణ, పోక శ్రీనివాసరావు,అబ్దుల్ గఫార్,కొల్లిపాక చంద్రశేఖర్,కొట్ట కిరణ్,సీలు బాబు రావు,కొప్పూరి బాబు,గడ్డం కరీముల్లా, కొండ్రకుంట లక్ష్మి,కోర్నెపటి శ్రీలత,షైక్ మదీనా మస్తాన్ బి,బొప్పూడి వెంకాయమ్మ,టీడీపీ నాయకులు పగడాల రెడ్డి,కొత్తూరి సుబ్బారాయుడు, గొట్టిపాటి జనార్దన్ బాబు,పెరికాల రాయప్ప, చౌడయ్య, పల్లవరపు ప్రసాద్,అత్తులూరి సాంబశివరావు,మన్నాన్ షరీఫ్, మొహమ్మద్ రఫీ,మాబు,పులిమి రామిరెడ్డి,నారాయణ,జల్లపల్లి శేషమ్మ,రాధికా,కనుమూరి లక్ష్మి,లావణ్య,నాసరమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 24, సెప్టెంబరు 2023

## మహిళారిజర్వేషన్: మరో 'జుమ్లా'!

భారతదేశ రాజ్యాంగబద్ధ, పార్లమెంటరీ చరిత్రలోని ముఖ్య తేదీలలో ప్రముఖంగా ప్రస్తావనార్హమైనవి మూడు ఉన్నాయి. అవి: (1) సెప్టెంబర్ 12, 1996– ప్రధానమంత్రి దేవెగౌడ ప్రభుత్వం రాజ్యాంగ (81వ సవరణ) బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మూడో వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని ఈ బిల్లు ప్రతిపాదించింది. ఇంతకు మించి ఆ బిల్లు ఆమోద ప్రక్రియలో ఎటువంటి పురోగతి లేదుబీ (2) మార్చి 9, 2010– ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం రాజ్యాంగ (108వ సవరణ) బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టింది. 1996 బిల్లు లాంటిదే ఇది కూడా. 186:1 ఓట్లతో ఈ బిల్లు ఆమోదం పొందింది. దానిని లోక్‌సభకు పంపించారు. అయితే అది అక్కడ పెండింగ్‌లో ఉండిపోయింది. 15వ లోక్‌సభ రద్దు కావడంతో ఆ బిల్లుకు కాలం చెల్లిపోయిందిబీ (3) సెప్టెంబర్ 18, 2023 – ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజ్యాంగ (128వ సవరణ) బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. గతంలోని రెండు బిల్లుల వలే ఇది కూడా లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మూడో వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని ప్రతిపాదించింది. అయితే ఈ బిల్లులో మూడు షరతులు ఉన్నాయి. అవి దిగ్భ్రాంతికరమైన షరతులు. పార్లమెంటు ఉభయ సభలూ 'నారీశక్తి వందన–2023' ను ఆమోదించాయి. రాష్ట్రపతి ఆమోదంతో అది కొత్త అధికరణ 334ఎ కింద అమలులోకి వస్తుంది. ఈ విషయమై ఆ బిల్లు ఇలా పేర్కొంది : రాజ్యాంగ (128వ సవరణ) చట్టం అమలు మొదలయి, జనాభా గణన జరిగి, దాని వివరాల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగిన తరువాత మహిళా రిజర్వేషన్ చట్టం అమలవుతుంది'. జనాభా గణన వాస్తవానికి 2021 సంవత్సరంలోనే జరగవలసి ఉన్నది. సహేతుకం కాని కారణాలతో జన గణనలో జాప్యం జరుగుతోంది. జనాభా గణన దేశ వ్యాప్తంగా జరిగే కార్యక్రమం. దాని ఫలితాలను ప్రచురించేందుకు రెండు సంవత్సరాల సమయం పడుతుంది. తదుపరి జనాభా గణన తేదీ ఇంకా నిర్ధారణ కాలేదు. ఇదొక అనిశ్చిత పరిస్థితి. రాజ్యాంగ అధికరణ 82లోని మూడో నిబంధన ప్రకారం లోక్‌సభలో ప్రతీ రాష్ట్రానికి సీట్ల పునః కేటాయింపును 2026 వరకు నిలిపివేశారు. 'ఒక వ్యక్తి, ఒక ఓటు' సూత్రం ప్రకారం దక్షిణ భారతావని, పశ్చిమ భారత రాష్ట్రాల సీట్ల సంఖ్య తగ్గిపోతుంది. ఉత్తరాది రాష్ట్రాల సీట్ల సంఖ్య పెరుగుతుంది. సీట్లను కోల్పోయే రాష్ట్రాలు ఈ పరిస్థితిని అంగీకరిస్తాయా? నాణ్యమైన విద్యావసతులు, మెరుగైన ఆరోగ్యభద్రతా సదుపాయాలు కల్పించి, కుటుంబ నియంత్రణ గురించి విస్తృతంగా, విపులంగా, సుబోధకంగా ప్రచారం చేసి ప్రజలను అందుకు అన్ని విధాల సంసిద్ధులను, సుముఖులను చేసినందుకు తమను ఈ విధంగా శిక్షిస్తున్నారని దక్షిణ, పశ్చిమ రాష్ట్రాలు విమర్శిస్తున్నాయి. 2026 అనంతరం చేపట్టే మొదటి జనాభా గణన ఫలితాలను ప్రచురించిన అనంతరం రాష్ట్రాలకు సీట్ల పునః కేటాయింపునకు రాజకీయ అవరోధాలు ఏర్పడే అవకాశమున్నది. లోక్‌సభలో రాష్ట్రాలకు సీట్ల పునః కేటాయింపు అనంతరం కొత్త 'డీ లిమిటేషన్ చట్టం' కింద నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రారంభమవుతుంది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ చివరిసారి 2002లో ఆరంభమై ఆరేళ్ల అనంతరం 2008 ఫిబ్రవరి 19న ముగిసింది. ఆయా ప్రక్రియల అనుక్రమం ఇలా ఉంటుంది: 2026 అనంతరం మొదటి జనాభా గణన, ఫలితాల ప్రకటనబీ లోక్‌సభలో రాష్ట్రాలకు సీట్ల పునః కేటాయింపుబీ కొత్త డీలిమిటేషన్ చట్టంబీ నియోజకవర్గాల పునర్విభజన. ఇవన్నీ పూర్తయిన తరువాతే మహిళా రిజర్వేషన్లు అమలులోకి వస్తాయి. అయితే ఈ వరుసలోని ప్రతీ ప్రక్రియను ముగించే తేదీ ఏమిటో ఇంకా నిర్ధారించలేదు. ఈ అనిశ్చిత సంఘటనలపై మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు ఆధారపడి వున్నది. మొత్తం మీద ఈ కొత్త రిజర్వేషన్ల అమలు ప్రారంభమయ్యేది 2029 సంవత్సరం తరువాతే కావచ్చని నేను భావిస్తున్నాను. చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు అమలుపరచడంలో ఎదురయ్యే అవరోధాలు, ఆటంకాల గురించి మోదీ ప్రభుత్వానికి తెలియదా? 1996, 2010 సంవత్సరాలలో ప్రవేశ పెట్టిన బిల్లులలో అటువంటి అవరోధాలు లేవు. మోదీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఈ అవరోధాలను కల్పించిందని మహిళలు ఆరోపిస్తే అది పూర్తిగా సమర్థనీయమే అవుతుంది. గౌరవనీయ ప్రధానమంత్రి సెప్టెంబర్ 19న మూడు వేర్వేరు సందర్భాలలో చేసిన వ్యాఖ్యలలో మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులో ఎదురయ్యే అవరోధాలను తమ ప్రభుత్వం ఎలా అధిగమించనున్నదో వెల్లడించలేదు. ఆ బిల్లుకు ముందుగా విధించిన షరతులపై ప్రభుత్వ మౌనం ఒక శుభ శకునాన్ని సూచించడం లేదు. మహిళా బిల్లు అమలు బాధ్యతను తదుపరి ప్రభుత్వం లేదా ఆ తరువాత వచ్చే ప్రభుత్వంపైనే మోదీ సర్కార్ మోపదలుచుకున్నదనేది స్పష్టం. ఒక పండ్ల బుట్టను మహిళలకు ఇచ్చి అందులోని ఫలాలు సమీప భవిష్యత్తులో తినకూడదని ఆంక్షలు విధించడంలా 'నారీశక్తి వందన్%--%2023' వ్యవహారం ఉందనడం సత్య దూరం కాదు. మహిళలు అనేక జీవన రంగాలలో బాగా వెనుకబడి ఉన్నారు. పార్లమెంటు, రాష్ట్ర శాసన వ్యవస్థలతో సహా వివిధ రంగాలలో వారికి సరైన ప్రాతినిధ్యం లేదు. వారి సంప్రదాయ సామాజిక హోదా, అస్వతంత్ర ఆర్థిక ప్రతిపత్తే అందుకు కారణాలుగా చెప్పవచ్చు. నిమ్న సామాజిక హోదా, వ్యక్తిగత ఆదాయం తక్కువగా ఉండడం, గృహిణి బాధ్యతలు సంయుక్తంగా చాలా మంది మహిళలను కుటుంబ బాధ్యతలకే పరిమితం చేస్తున్నాయి. తత్కారణంగానే రాజకీయ కార్యకలాపాలలో వారు సరైన స్థాయిలో పాల్గొనలేకపోతున్నారు. రాజకీయ రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని ఇతోధికంగా పెంపొందించేందుకు దివంగత ప్రధానమంత్రులు రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు చొరవ తీసుకున్నారు. స్థానిక స్వపరిపాలనా సంస్థలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చట్టాలను వారు తీసుకొచ్చారు. ఆ కొత్త చట్టాల ఫలితంగానే గ్రామ పంచాయత్‌లకు, పురపాలక సంఘాలకు దాదాపు 13 లక్షల మంది మహిళలు ఎన్నికవుతున్నారు. ఈ ప్రగతిశీల పరిణామ తదుపరి తార్కిక పురోగతి లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించడమే. చట్ట సభలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపొందించాలనే భావన మూడు దశాబ్దాల క్రితం అంకురించింది. అయితే అది ఇంతవరకూ పూర్తిగా ఆచరణలోకి రాలేదు. దాని అమలులో ఇంకెంత మాత్రం జాప్యం కూడదు. మహిళలు తమ ఓటు శక్తి ఏమిటో గ్రహించిన కాలమిది. ప్రస్తుతమున్న నియోజకవర్గాల నుంచే కొన్ని నియోజకవర్గాలను గుర్తించి, వాటిని మహిళలకు ప్రత్యేకంగా కేటాయించాలి. ఇందుకు జనాభా గానీ, నియోజకవర్గాల పునర్విభజన గానీ అవసరం లేదు. ఓటర్ల జాబితాలను తాజాగా సవరించితే సరిపోతుంది (ఇప్పుడు అన్ని రాష్ట్రాలలోనూ పంచాయత్‌లు, పురపాలక సంఘాలలో మహిళలకు సీట్లను రిజర్వ్ చేసేందుకు ప్రస్తుతమున్న ఓటర్ల జాబితాలనే ఉపయోగిస్తున్నారు). చట్ట సభలలో మహిళలకు 33 శాతం ప్రాతినిధ్యం కల్పించేందుకు ప్రస్తుత ప్రభుత్వం 'నారీ శక్తి వందన–2023' బిల్లును రూపొందించి, పార్లమెంటు ఉభయ సభలలో ప్రవేశపెట్టి ఆమోదం పొందింది. ఈ బిల్లు ఫలితంగా రాజ్యాంగంలో కొత్త అధికరణ 344ఎ ను చేర్చారు.

## డ్రైనేజి నీటితో తడిసి ముద్దవుతున్న రోడ్లు

హైదరాబాద్ నగరంలో నలభై శాతం రోడ్లు డ్రైనేజీ నీటితో తడిసి ముద్దవుతుంది. రోడ్లపై నుంచి డ్రైనేజీ నీరు ప్రవహిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చాల పోష్ లొకాలిటీ అలాగే గ్రీన్ ఛాలెంజిలో ఉత్తమ కాలనీలుగా గుర్తింపు పొందిన కాలనీలు సైతం డ్రైనేజీ కంపుతో సతమతమవుతున్నారు. నలభై ఏళ్ల క్రితం వేసిన పైపులైన్ వాటి మీద పెద్ద పెద్ద చెట్లు, చెట్ల వేర్లు డ్రైనేజీ పైప్ లైన్ ధ్వంసం అయిన ఆనవాళ్లు చాల చోట్ల ఉంది. సైనిక్ పురి, వాయుపురి, పెద్ద భవంతులు విశాలమైన రోడ్ల పై మురుగు నీరు ధారావాహికంగా ప్రవహిస్తున్నా, సామజిక మాధ్యమాల ద్వారా పోస్టులు పెట్టినా జిహెచ్ఎంసి, సీవేజ్ బోర్డు అధికారులకు చలనం లేదు. ఏయస్ రావు నగర్, మహాత్మా గాంధీ బస్తీ, మౌలాలీ, రాధిక దగ్గర మురుగు నీరు మోకాలి లోతు వెళుతున్నా, మ్యాన్ హోల్ ధ్వంసం అయి రోడ్లు గుంతలుగా మారింది. నాలుగు కర్రలు నాటి ప్లాస్టిక్ బాక్సులు పెట్టి హెచ్చరిక బోర్డు పెడుతున్నారు. శాశ్వత పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేద్దామన్న స్పృహ స్థానిక నాయకులకు కార్పొరేటర్లకు లేకుండా పోయింది. స్థానిక ఎమ్మెల్యే కు వచ్చే ఎన్నికల్లో పోటీలో లేకపోవడంతో సమస్యల పరిష్కారం పట్ల ఉత్సాహం కనపరచడం లేదు. అలాగే సీటు ఆశించిన మిగతా నాయకులు సైతం మిన్నకున్నారు. థర్డ్ ఎవెన్యూ, ఫిఫ్త్ ఎవెన్యూ రోడ్లు, సాయిబాబా ఆఫీసర్స్ కాలనీ నిర్వాసితుల సంక్షేమ సంఘం అధ్యక్షుడి ఇంటి ముందు డ్రైనేజీ పైపులు ధ్వంసం అయి సంవత్సరం గడుస్తున్నా రోజు రోడ్డుపై నుంచి డ్రైనేజీ నీరు ప్రవహిస్తోంది. సైనిక్ పురి, సాయిబాబా ఆఫిసర్స్ కాలనీ, భాస్కర్ రావు నగర్ డ్రైనేజ్ వ్యవస్థ అస్థవ్యస్తంగా ఉంది.



జిహెచ్ఎంసి అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా పాత డ్రైనేజీ పైపులైన్ సామర్థ్యం సరిపోకపోవడంతో తరుచూ మ్యాన్‌హోల్స్ పొంగి మురుగు రోడ్లపై పారుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు నీటి సమస్య వల్ల దుర్వాసన, దోమలు వృద్ధి చాలా అవస్థలు పడ్డారు. డ్రయినేజీ చాంబర్ నుంచి మరుగునీరు ప్రవహిస్తూ రోడ్డు పై వెళు తున్న పాదచారుల పై పడుతున్నది. ఇదే రహదారిలో వాకింగుకు వస్తూ ఆ డ్రైనేజీ నీటిలో నడుస్తూ అపవిత్రం అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గృహాలకు సంబంధించిన డ్రైనేజీ నీరు చాంబర్ ద్వారా పొంగి రోడ్డుపై ప్రవహిస్తుండడంతో దుర్వాసనతో కంపుకొడుతుందని స్థానికులు వాపోతున్నారు. ఈ డ్రైనేజీ నీటి పారుదలతో పందుల సంచారం, ఈగలకు, దోమలకు నిలయంగా మారింది. ఇప్పటికైనా సీవేజి అధికారులు, కాప్రా మునిసిపల్ అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకొని డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా పునరుద్ధరించాలని, రోడ్డు పైకి నీరు చేరకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. డ్రైనేజి పైపులైన్ నలభై శాతం మేరకు దెబ్బతిన్నది, నూతనంగా డ్రైనేజీ పైపులైను ఏర్పాటుతో మురుగు సమస్య తీరుతుంది. ప్రజలు ఎన్నో ఏండ్లుగా ఎదు ర్కొంటున్న మురుగునీటి సమస్యకు పరిష్కారం చూపలేని నాయకులు ఉంటే ఎంత లేకపోతే ఎంత. అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో చిన్నపాటి వర్షం పడినా, మురుగునీరు పొంగిపొర్లి నీరు నిలిచిపోవడంతో ఆ దారి గుండా వెళ్లే వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు, మాటిమాటికి మురుగు నీటి లీకేజీ సమస్య తలెత్తడం ఇక్కడ పరిపాటిగా మారింది. జలమండలి అధికారులు మురుగునీటి లీకేజీ తలెత్తినప్పుడల్లా పూర్తిస్థాయిల్లో సమస్యను పరిష్కరించలేని పరిస్థితి ఏర్పడింది. అలాగే వీధి కుక్కల బెడద విపరీతంగా ఉంది మేయర్ గద్వాల విజయలక్ష్మి , ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఈ ప్రాంతంలో పర్యటించి మురుగునీటి సమస్య వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తించాలి. మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నూతనంగా పైపులైన్ ఏర్పాటు చేసి డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించేందుకు నిధులను మంజూరు చేయాలి. డ్రైనేజీ నిర్మాణ పనులు చేసేందుకు సైనిక్ పురి, మౌలాలి జలమండలి అధికారులు పనులకు శ్రీకారం చుట్టాలి. ప్రజలు సైతం పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ తమ వంతు బాధ్యతగా చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు ప్రజాప్రతినిధులు పలు అవగాహన కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించినప్పటికీ మార్పు రాకపోవడం శోచనీయం.

## అక్రమంగా జైళ్లలో మగ్గుతున్న వారి మాటేమిటి ?

90 శాతం వికలాంగుడైన ప్రొఫెసర్ సాయిబాబా, ప్రముఖ న్యాయవాది సుధా భరద్వాజ్, కవి రచయిత వరవరరావు, విద్యావేత్త స్వయానా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనవడు ఆనంద్ తెల్తుంబ్డే, రోనా విల్సన్, గౌతమ్ నవలఖ, సాగర్ గోర్కే, మీరన్ హైదర్ వంటి వారి మీద పెట్టిన కేసులు చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఇక్కడే రాజ్యం పక్షపాత వైఖరి అర్థమవుతుంది. ప్రభుత్వాలను కూలదోసేవారుగా, ప్రజాస్వామ్య యుతంగా ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలను తుపాకీతో స్వాధీనం చేసుకుంటారని వారిపై ప్రధాన అభియోగం. రాజకీయ నాయకుల మీద పెట్టిన అభియోగాలు వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని. ఎ.పి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో వున్నారు. గత కొద్ది నెలల క్రితం తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ, అంతకుముందు ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా కూడా జైలుకు వెళ్లారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కుమార్తె, ఎమ్మెల్సీ కవిత విషయంలోనూ అరెస్టు హైడ్రామా నడుస్తోంది. నిజానికి ఇటువంటి రాజకీయ కక్షలు, కేసులు పెట్టుకోవడం, కోర్టుల చుట్టూ తిప్పడం, మన దేశానికి, రాష్ట్రానికి కొత్తేమీ కాదు. అధికారంలో ఉన్న పార్టీలు ప్రతిపక్షాలలో ఉన్న ప్రముఖ నాయకుల మీద కేసులు పెట్టడం, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వారు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నవారిపై లేక ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్న పార్టీల నాయకులపై తమ చేతుల్లో ఉన్న నిఘా సంస్థల ద్వారా కేసులు పెట్టడం కూడా గతంలో చూశాం. అయితే కేంద్ర బిజెపి సర్కారు పాలనలో ఇది మరింత తీవ్రంగా వుంది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి లొంగిపోతే ఫర్వాలేదు. కాని ఏమాత్రం వ్యతిరేకంగా వున్నా వారిపై ఇ.డి, సిబిఐ, ఐ.టి...ఇలా ఎన్నో దాడులు. నయా ఉదారవాద విధానాలు వచ్చాక పొలిటీషియన్ – బ్యూరోక్రాట్ – క్యాపిటలిస్టుల మధ్య విడదీయరాని బంధం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రత్యర్థులను వేటాడడానికి, లొంగదీసుకోవడానికీ బిజెపి పాలకులు కేంద్ర దర్యాప్తు సంస్థలను యథేచ్ఛగా వాడుకుంటున్నారు. ఏది ఏమైనా ఏ కేసులూ (లాలూ ప్రసాద్ యాదవ్ వంటివి తప్ప) దాదాపు నిలబడవు. అసలు కేసులే ఏళ్ల తరబడి నడుస్తుంటాయి. తీర్పులు వచ్చే నాటికి పరిస్థితి మారిపోతుంది. వాటిపై ప్రజల ఆసక్తి తగ్గిపోతుంది.

### రాజ్యం నిజ స్వరూపం

ఈ గందరగోళం మధ్య రాజ్యం నిజ స్వరూపం తెలుసుకోవడం కష్టం. పాలక పార్టీల కోరిక, ప్రయత్నం కూడా అదే. ఈ క్రమంలో చట్టాల గురించి, న్యాయస్థానాల గురించి మధ్యతరగతి, ఉన్నత వర్గాలలో పెద్ద చర్చే జరుగుతుంటుంది. తప్పు చేసిన వాడు ఎన్నటికీ తప్పించుకోలేడని, చట్టం ముందు అందరూ సమానులేనని, కింది కోర్టులో కాకపోతే పైకోర్టులో తప్పక న్యాయం జరుగుతుందని, న్యాయస్థానాలు స్వతంత్రంగా వ్యవహరిస్తుంటాయని, రాజకీయ ప్రలోభాలకు లోనుకావని... ఇలా అనేక వాదనలు ముందుకు తేబడుతూ ఉంటాయి. రాజ్యం యొక్క అసలు వర్గ స్వభావం గురించి చర్చ కనపడనివ్వరు. ఈ రోజు భారతదేశంలో కనీసం ఒక వంద మంది ప్రముఖులు– న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు, పత్రిక విలేకరులు, సాంఘిక మాధ్యమంలో ప్రముఖులు, కార్మిక నాయకులు, విద్యార్థి నాయకులు, కవులు, రచయితలు, కళాకారులు వంటి వారు–ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గుతున్నారు. 90 శాతం వికలాంగుడైన ప్రొఫెసర్ సాయిబాబా, ప్రముఖ న్యాయవాది సుధా భరద్వాజ్, కవి రచయిత వరవరరావు, విద్యావేత్త స్వయానా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనవడు ఆనంద్ తెల్తుంబ్డే, రోనా విల్సన్, గౌతమ్ నవలఖ, సాగర్ గోర్కే, మీరన్ హైదర్ వంటి వారి మీద పెట్టిన కేసులు చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఇక్కడే రాజ్యం పక్షపాత వైఖరి అర్థమవుతుంది. ప్రభుత్వాలను కూలదోసేవారుగా, ప్రజాస్వామ్య యుతంగా ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలను తుపాకీతో స్వాధీనం చేసుకుంటారని వారిపై ప్రధాన అభియోగం. రాజకీయ నాయకుల మీద పెట్టిన అభియోగాలు వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని. కానీ అణగారిన, దళిత, గిరిజన, మైనారిటీ, మహిళల గురించి మాట్లాడే వాళ్లు, రాసేవాళ్లు, పాడేవాళ్లు, ఉద్యమించే వాళ్లు మాత్రం ప్రభుత్వాన్ని కూలదోయటానికి కుట్రలు చేసేవారుగా రాజ్యం ముద్ర వేస్తుంటుంది.

బిజెపి అధికారంలోకి వచ్చిన అనంతరం ఏడేళ్లలో 'ఉపా' చట్టం కింద



అరెస్టు చేయబడ్డవారు 10,552 మంది. ఇందులో దోషులుగా కోర్టులు నిర్ధారించింది కేవలం 98 మందిని మాత్రమే. కానీ వేలాదిమంది బెయిల్ రాక నెలలు, సంవత్సరాలు జైళ్లలో మగ్గారు, ఇంకా మగ్గుతున్నారు. మహమ్మద్ ఇలియాస్, మహమ్మద్ ఇర్ఫాన్ ఇద్దరు 30 ఏళ్ల యువకులు. వీరికి లష్కర్ ఏ తోయిబా అనే ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్నాయని మహారాష్ట్ర యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ 2012లో అరెస్టు చేసింది. తొమ్మిదేళ్ల తర్వాత విచారణలో వారికి అటువంటి సంబంధాలు ఏమీ లేవని తేల్చి విడుదల చేసింది. అలాగే మహమ్మద్ అమీర్ ఖాన్ అనే ఢిల్లీ యువకుడిని పాకిస్తాన్ ఏజెంట్ అని ముద్రవేసి 23 సంవత్సరాలు జైల్లో పెట్టి చివరికి నిర్దోషి అని విడుదల చేసింది. ఇలా అనేకమంది యువకులను బిజెపి పాలిత రాష్ట్రాలలో కానీ, మరీ ముఖ్యంగా జమ్మూ కాశ్మీర్లో కానీ తల తోక లేని కేసులు పెట్టడం, ఏళ్ల తరబడి బెయిల్ ఇవ్వకుండా, అసలు విచారణే లేకుండా జైల్లో దుర్భరమైన పరిస్థితులకు వారి జీవితాలకు బలి చేయడం ఒక ధోరణిగా సాగుతున్నది. విలువైన వారి యవ్వన జీవితమంతా నాశనం చేయబడుతున్నది. కానీ వారి గురించి చర్చ ఎక్కడా కనపడదు. అలాగే పాత్రికేయులు కూడా అన్యాయంగా బలవుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లో ఆ ప్రభుత్వం, పోలీస్ శాఖ ఒక దళిత మహిళను అంతం చేసిన తీరును కవర్ చేసినందుకు సిద్ధికి కప్పన్ ఎంత భయానకమైన పరిస్థితిని ఎదుర్కొనేలా చేసిందో మనం చూస్తున్నాం. ఇదంతా చూస్తుంటే ఆర్థిక నేరగాళ్లకు, అందులో వారు పాలక వర్గాల మనుషులైతే వారిని రాజ్యం చూసే తీరుకు, ప్రభుత్వం మీద అణగారిన ప్రజల కోసం, సాంఘిక న్యాయం కోసం, లౌకిక తత్వాన్ని కాపాడటం కోసం, పోరాడే ఉద్యమకారులను పరిగణించే తీరుకు ఉన్న తేడా విదితమవుతుంది. రాజ్యం వర్గ ధోరణిని వ్యక్తం చేస్తుంది.

### చట్టం కొందరికి చుట్టమే...

ఈ చట్టం ఎవరికీ చుట్టం కాదు అనేది ఒక నానుడి మాత్రమే. పాలక పార్టీలు తిట్టుకోవడానికి ఉపయోగ పడే నినాదం మాత్రమే. చట్టం లేక రాజ్యం పాలకవర్గానికి కచ్చితంగా చుట్టమేనని దేశంలో జరుగుతున్న పై వివరాలను బట్టి అర్థం చేసుకోవచ్చు. 'ఉపా' చట్టం పరిధిలో 2019లో 1948 మందిని అరెస్టు చేస్తే శిక్ష పడింది 34 మందికే. 2020లో 1321 మందికి అరెస్టు చేస్తే 80 మందికి మాత్రమే శిక్ష పడింది. 2021 లో 1621 మందిని అరెస్టు చేస్తే కేవలం 62 మందికి మాత్రమే శిక్ష పడింది. 2022–23 సంవత్సరాలలో కూడా బహుశా ఇదే ధోరణి కొనసాగుతూ ఉన్నది. 2019లో విచారణ పెండింగ్‌లో ఉన్న 2224 మందిలో 238 మంది మూడు నుండి ఆరు నెలల మధ్య జైళ్లలో ఉన్నారు. మూడు నుండి ఐదు సంవత్సరాల మధ్య 416 మంది, ఒకటి నుండి మూడు సంవత్స రాల మధ్య దాదాపు 1200 మంది జైళ్లల్లో ఉన్నారు. అదే 2021 నాటికి విచారణ ఎదుర్కొంటున్న 2,800 మందిలో మూడేళ్లకు పైగా జైల్లో ఉన్నవారు 1113 మంది. చట్టం పాలకుల చుట్టమేనని పదే పదే నిరూపితం అవుతున్నది.

## నార్కోటిక్ పోలీసుల ముందుకు హీరో నవదీప్



హైదరాబాద్ :ప్రజాపాలన ప్రతినిధి నేడు నార్కోటిక్ పోలీసుల ముందుకు హీరో నవదీప్ రానున్నాడు. మాదాపూర్ డ్రగ్స్ కేసులో ఎ29 గా హీరో నవదీప్ ఉన్న విషయం తెలిసిందే. డ్రగ్స్ సప్లయర్ రామచందర్‌తో నవదీప్‌కు ఉన్న సంబంధాలపై నార్కోటిక్ పోలీసులు వివరాలు ఆరా తీయనున్నారు..హీరో నవదీప్ ద్వారా ఇండస్ట్రీకి డ్రగ్స్ సరఫరా అయినట్టు అనుమానిస్తున్నారు. సప్లయర్ రామచందర్ పట్టుబడినప్పటి నుంచి హీరో నవదీప్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. అనంతరం ముందస్తు బెయిల్ పిటిషన్ కోసం హైకోర్టును ఆశ్రయించాడు. ముందస్తు బెల్ పిటిషన్ కొట్టేసి 41 ఏసీఆర్‌పీసీ కింద విచారణకు హాజరు కావాలని నవదీప్‌కు హైకోర్టు సూచించింది. ఆదేశాల నేపథ్యంలో నవదీప్‌కు 41 ఏసీఆర్‌పీసీ నోటీసులు జారీ చేశారు..

## గిడుగు రుద్రరాజుకు ఘన స్వాగతం



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఇంటికి రావడం జరిగింది. వారికి నేను కండువాతో స్వాగతం పలుకగా మా అన్నయ్య పోతిన వెంకటేశ్వరరావు శాలువాతో సత్కరించారు. ఆయనకి మా అన్నయ్యకి ఉన్న అనేక సంవత్సరాల సాన్నిహిత్యం గురించి ఇద్దరు అక్కడ ఉన్న నాయకులతో పాలుపంచుకోవడం వారి బంధాన్ని నెమరవేసుకోవడం నాకు చాలా సంతోషం కలిగించింది. అధ్యక్షులు వారితోపాటు వచ్చిన వారిలో రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు తాంతియకుమారి, లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు వలిబోయిన గురునాధం, నగర అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, కృష్ణ జిల్లా మాజీ అధ్యక్షులు దనేకుల మురళి, ఏఐసిసి సభ్యులు సతీష్, నాయకులు పోతిన పైడారావు, పోతిన బేసికంటేశ్వరుడు, రాంపిళ్ళ శ్రీనివాసరావు, బెవర శ్రీను, ఎండి గౌస్, నాగూర్, షేక్ ఖుర్షీద, కాంగ్రెస్ నాయకులు మరియు యువజన కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## వినాయక చవితి మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే,వెలంపల్లి



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి విజయవాడ పశ్చిమ వినాయక చవితి మహోత్సవములలో.పశ్చిమలో పలు చోట్ల నిర్వహించిన ప్రత్యేక పూజాలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని భక్తులకు అన్నప్రసాదాని వడ్డించిన పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు..ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి , శాసన మండలి సభ్యులు ఎండి రుహుల్లా , రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ ఖాజా , డిప్యూటీ మేయర్ అవుతూ శైలజ , కార్పొరేటర్లు యరడ్ల ఆంజనేయ రెడ్డి , పడిగపాటి చైతన్య రెడ్డి , మైలవరపు రత్నకుమారి , కృష్ణా రెడ్డి , దేవిరెడ్డి ఆంజనేయ రెడ్డి, బొమ్ము మధు , మల్లెల శ్రీనివాస రెడ్డి , కంది శ్రీనివాస రెడ్డి. పాల్గొన్నారు

## విద్యార్థిని విద్యార్థులు ర్యాగింగ్ కి పాల్పడితే కఠిన చర్యలు ..: సీనియర్ సివిల్ జడ్జి మాధవి




పిఠాపురం, ప్రజాపాలన ప్రతినిధి విద్యార్థిని విద్యార్థులు ర్యాగింగ్ కి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి కె.మాధవి పేర్కొన్నారు.పిఠాపురం పట్టణంలో పాలిటెక్నికల్ కళాశాలలో శనివారం విద్యార్థులను ఉద్దేశించి న్యాయవిద్యాన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో ముఖ్య అతిథి సీనియర్ సివిల్ జడ్జి మాధవి మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహనతో పాటు ర్యాగింగ్ కి పాల్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థి దశలో ర్యాగింగ్ పాల్పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. చట్టాలలో ఉన్న పలు అంశాలపై అవగాహన కల్పించారు.అలాగే జూనియర్ సివిల్ జడ్జి ఎం.సుధారాణి, స్థానిక సూర్యరాయ డిగ్రీ కళాశాలలో చట్టాలపై యాంటీ ర్యాగింగ్ పై విద్యార్థిని ఉద్దేశించి పలు సూచనలు సలహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్ సంజీవరావు,లెక్చరర్ గంగరాజు,న్యాయవాదులు బాదం ఈశ్వర్ బాబు, బంగారు రామకృష్ణ,ఎస్కే అబ్రిష,జిఎస్ భాస్కరాచార్యులు,దల్లి శ్రీను,మహమ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి బెయిల్ జీవితానికి పదేళ్లు పూర్తి




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి జగన్ రెడ్డి పదేళ్ల బెయిల్ పై గిన్నిస్ రికార్డ్ కి అప్లై చేస్తున్నా ఈ రోజు జిల్లా పార్టీ కార్యాలయం, విజయవాడ లో జరిగిన విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొత్త నాగేంద్ర కుమార్ (నాగబాబు) మాట్లాడుతూముద్దాయి గా బెయిల్ పై అత్యధిక కాలం వున్న ఘనుడు గా భారతదేశం లో చరిత్ర సృష్టించిన జగన్ రెడ్డి.10 సంవత్సరాలు బెయిల్ పై వున్న ఘనుడు గా నమోదు కొరకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారికి, లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారికి అప్లై చేస్తున్నాంజగన్ రెడ్డి ఆర్థిక నేరాలకు పాల్పడి, 16 నెలలు జైల్లో చిప్పకూడు తిని, 43 వేల కోట్లు ఈ డి అటాచ్మెంట్ జరిగి, సిబిఐ కేసులు ఉండి బెయిల్ పొంది నేటికి పది సంవత్సరాలు పూర్తయింది అన్నారు.10 సంవత్సరాలు బెయిల్ పై ఉ ండి ఇంతవరకు శిక్ష పడలేదంటే జగన్ రెడ్డి వ్యవస్థలను ఏ విధంగా మేనేజ్ చేస్తున్నాడో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ముఖ్యమంత్రి అయిన దగ్గర నుండి నాలుగున్నర సంవత్సరాలుగా కోర్టు వాయిదా కూడా వెళ్లకుండా వ్యవస్థల్లో ఉన్న లోపాలను అడ్డుపెట్టుకొని పబ్బం గడుపుతున్నాడు అన్నారు. జగన్ రెడ్డి పై అభిమానం తో, జగన్ కు సానుభూతి రావాలి అని వైజాగ్ Airport లో కోడికత్తి తో దాడి చేసిన శ్రీను నేటివరకు జైల్ లోనే బెయిల్ లేకుండా వుంటే, ఆ ఘటన తో లబ్ధి పొందిన జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి నాలుగున్నర సంవత్సరాల అయినా కోడి కత్తి కేసులో కనీసం సాక్ష్యం చెప్పడానికి కూడా కోర్టుకు హాజరుకాకుండా, జగన్ రెడ్డి కోసం జైలుకెళ్ళిన శీను కి బెయిల్ రానీయకుండా జైల్లోనే ఉంచాడన్నారు. సొంత బాబాయిని హత్య చేయించి, సానుభూతి పొంది, అధికారంలోకి వచ్చి హంతకులను కాపాడుకుంటూ, సొంత చెల్లి సునీతమ్మను నడి రోడ్డుపై వదిలేసాడు అన్నారు. ఇన్ని నేర చరిత్రలు ఉన్న జగన్ రెడ్డికి, నీతి నిజాయితీకి, అభివృద్ధికి మారు పేరు అయిన చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టినంతమాత్రాన అవినీతి మరక అంటుకుంటుందను కోవడం జగన్ రెడ్డి మూర?త్వం అన్నారు. జగన్ రెడ్డి అవినీతి కేసులో సిబిఐ అరెస్టు చేసినప్పుడు తల్లి, చెల్లి, భార్య తప్ప సొంత పార్టీ వారు ఎవరు బయటికి రాలేదని, కానీ చంద్రబాబు ని అక్రమంగా అరెస్టు చేస్తే ప్రపంచ దేశాలలో నిరసనలు వెల్లువెత్తుతున్నాయని, అది చంద్రబాబు వ్యక్తిత్వం అన్నారు.

## గ్రామాల్లో ప్రత్యేక పూజలు అందుకుంటున్న గణనాధులు



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,రావులపాలెం,ప్రజాపాలన ప్రతినిధి అత్యంత వైభవంగా గ్రామాల్లో ఘనంగా ప్రత్యేక పూజలు అందుకుంటున్న గణనాధులు మండలంలోని వీధి వీధిలో వెలసిన శివపార్వతీ తనయుడు లంభోధరులను అత్యంత భక్తి శ్రద్దలతో పూజిస్తున్న భక్తులు.పలు గణపతి మండపాల్లో పిట్లపై కూర్చొని పూజలు నిర్వహిస్తున్న పలువురు దంపతులు మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలోని స్థానిక పంచాయతీ వీధిలో ఉన్న శ్రీ రామాలయంలో వినాయకచవితి పండగను పురస్కరించుకొని రెండో సంవత్సరం కూడా ఏర్పాటు చేసిన గణపతి పూజ నవరాత్రులల్లో భాగంగా ప్రతీ రోజు ఉదయం సాయంత్రం రెండు పూటల ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి ఆలయ అర్చకులు ఖండవల్లి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో గోత్ర నామాలతో విఘ్నేశ్వరస్వామివారికి. సీతారామలక్ష్మణ హనుమాన్ వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు శనివారం నాడు గ్రామానికి చెందిన గుబ్బల రాంమోహన్ రావు(రాము )పద్మావతి దంపతులు పిట్లపై కూర్చొని కుటుంబ సభ్యులతో కలిసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు స్వామివారికి వివిధ రకాల పండ్లను ప్రసాదాలను నైవేద్యంగా సమర్పిస్తున్నారు మహిళలు చిన్నారులు విద్యార్థులు భక్తులు పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు

## చంద్రబాబు అరెస్టుపై కేసీఆర్ స్పందించాలి: మోత్కుపల్లి



హైదరాబాద్: ప్రజాపాలన ప్రతినిధి తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టును రాజకీయాలకు అతీతంగా ఖండించాలని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు కోరారు. చంద్రబాబును అరెస్టు చేసినందుకు జగన్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు..హైదరాబాద్‌లో మోత్కుపల్లి మీడియాతో మాట్లాడారు. 'జైలులో చంద్రబాబుకు ఏదైనా జరిగితే జగన్‌దే బాధ్యత. జగన్‌ను నమ్మి ఏపీ ప్రజలు పూర్తిగా మోసపోయారు. దళితులపై ఇన్ని ఘోరాలు గతంలో ఎప్పుడూ జరగలేదు. ఏపీ సీఎం జగన్ దళిత ద్రోహి. జగన్ వైఖరిని ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలి. చంద్రబాబు లాంటి నేతలను తీసుకెళ్లి జైలులో పెట్టి రాక్షసానందం పొందుతున్నారు. వైఎస్ కూడా ఇలా ఎప్పుడూ పరిపాలన చేయలేదు. దళిత డ్రైవర్‌ను చంపి మృతదేహాన్ని ఇంటికి తీసుకువచ్చి అప్పగించారు. పులివెందులలో దళిత మహిళను అత్యాచారం చేసి చంపారు. ప్రజల కోసం ఐదేళ్లలో బడ్జెట్‌లో రూ.7-8 లక్షల కోట్లు ఖర్చు చేసిన పెద్ద మనిషి చంద్రబాబు. అలాంటి వ్యక్తి.. ముష్టి రూ.300 కోట్లకు ఆశపడతారా? " అని ఏపీ ప్రభుత్వాన్ని మోత్కుపల్లి నిలదీశారు..చంద్రబాబు అరెస్టుపై తెలంగాణ సీఎం కేసీఆర్ స్పందించాలని మోత్కుపల్లి అన్నారు. "చంద్రబాబు ప్రభుత్వంలో కేసీఆర్ పని చేశారు. నేను ఎన్టీఆర్ ప్రభుత్వంలో పని చేశాను. రాజకీయాలు పక్కనపెట్టి కేసీఆర్ స్పందిస్తే.. ప్రజాస్వామ్యానికి మంచిది. నేను భారాసలోనే ఉన్నాను. కానీ, వ్యక్తిగతంగా చంద్రబాబు అరెస్టుపై స్పందించాను. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు కచ్చితంగా గెలుస్తారు." అని మోత్కుపల్లి తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఎన్టీఆర్ ఘాట్‌లో నిరసన దీక్ష చేపడతానని.. అదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిరసన దీక్ష చేస్తానని అన్నారు..

## భూమా అఖిలప్రియ నిరాహార దీక్ష భగ్నం..



నంద్యాల: ప్రజాపాలన ప్రతినిధి తెదేపా నేత, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రెండు రోజులుగా ఆమె నిరాహార దీక్ష చేపట్టారు..నంద్యాలలో చంద్రబాబును అరెస్టు చేసిన ఆర్కే ఫంక్షన్ హాల్ వద్ద ఆమె దీక్షకు దిగారు. ఆమె సోదరుడు జగత్ విఖ్యాత్‌రెడ్డి సైతం నిరవధిక దీక్షలో కూర్చున్నారు. దీంతో పోలీసులు శనివారం వేకువ జామున ఆమె దీక్షను భగ్నం చేశారు. అక్కడి నుంచి ఆమెను నంద్యాల డీఎస్పీ మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఆళ్లగడ్డకు తరలించారు. ఆళ్లగడ్డలోని నివాసంలోనికి వెళ్లేందుకు ఆమె నిరాకరించారు. పోలీసుల వాహనంలోనే దీక్షను కొనసాగిస్తానని ఆమె పట్టుబట్టారు. ఈ దశలో ఆళ్లగడ్డ పోలీసులు ఆమెను, ఆమె సోదరుడు విఖ్యాతరెడ్డిని ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేసి ఆమె నివాసానికి తరలించారు..

## తాటిపత్రిలో సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం..




గొల్లప్రోలు,ప్రజాపాలన ప్రతినిధి గొల్లప్రోలు మండలం తాటిపత్రి గ్రామంలోని బత్తుల మురళీ కృష్ణ ఫంక్షన్ హాలులో శ్రీమ్ అపర్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కిరణ్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలోని భాగంగా కిరణ్ కంటి ఆసుపత్రి వైద్యురాలు భవాని 95 మంది రోగులను పరీక్షించగా, 30 మందికి ఆపరేషన్లు అవసరమని తెలియజేశారు. ఆపరేషన్ అవసరమైన వారి అందరికి కూడా కిరణ్ కంటి ఆసుపత్రిలోనే ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ దైవజ్ఞరత్న ఆకొండి వెంకటేశ్వర శర్మ, ట్రస్ట్ సభ్యులు బత్తుల వీరభద్రం, ప్రముఖ న్యాయవాది పడాల రవి, పోగ్రాం మేనేజర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బాలినేతో భేటీ అయిన దారపనేని, దద్దాల, గుంటక



కనిగిరి ప్రజాపాలన ప్రతినిధి ప్రకాశం జిల్లా వైకాపా సీనియర్ నాయకులు, మాజీ మంత్రివర్యులు, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులు రెడ్డి ని అమరావతి లోని క్యాంపు కార్యాలయంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, హెచ్ఎం పాడు జడ్పిటిసి దద్దాల నారాయణ, వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి శనివారము మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు బాలినేనికి పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. అనంతరము స్థానిక సమస్యలు వారు బాలినేనికి వివరించారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత కనిగిరి ప్రాంతానికి విచ్చేయాలని వారు విన్నవించారు. పార్టీ బలోపేతం సంస్థాగత పరిస్థితులను గురించి బాలినేనికి దారపనేని, దద్దాల, గుంటక వివరించారు.

## జైలు మోహన్‌కు బెయిల్‌డే వార్షికోత్సవ శుభాకాంక్షలు: లోకేశ్



అమరావతి:ప్రజాపాలన ప్రతినిధి జైలులో ఉండాల్సిన సీఎం జగన్ పదేళ్లుగా బెయిల్‌పై ఉన్నారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. జనంలో ఉ ండాల్సిన నిజాయతీపరుడు, తెదేపా అధినేత చంద్రబాబు ప్రస్తుతం జైలులో ఉన్నారని పేర్కొన్నారు..ఈ మేరకు నారా లోకేశ్ ట్వీట్ చేశారు. "జైలు మోహన్‌కు బెయిల్‌డే పదో వార్షికోత్సవ శు భాకాంక్షలు. జైలు మోహన్.. ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేస్తున్నారు.రూ.42 వేల కోట్ల ప్రజాధనం దోచేశారు. జగన్‌పై సీబీఐ, ఈడీ సహా 38 కేసులు ఉన్నాయి. జైలులో ఉండాల్సిన ఆయన.. పదేళ్లుగా బెయిల్‌పై ఉన్నారు" అని లోకేశ్ ధ్వజమెత్తారు..

## క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఆదేశాలను సుప్రీంలో సవాల్ చేసిన చంద్రబాబు



దిల్లీ: ప్రజాపాలన ప్రతినిధి ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. స్కిల్ కేసులో క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో చంద్రబాబు తరఫు న్యాయవాదులు పిటిషన్ వేశారు..తనపై ఏసీబీ కోర్టు ఇచ్చిన రిమాండ్‌ను క్వాష్ చేయాలని పిటిషన్‌లో చంద్రబాబు కోరారు. సోమవారం ఈ పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి ఎదుట ప్రత్యేకంగా మెన్షన్ చేసి.. వెంటనే విచారణ చేపట్టాలని కోరే అవకాశం ఉంది. దర్యాప్తు తుది దశలో ఉ న్నందున కేసులో జోక్యం చేసుకోలేమంటూ చంద్రబాబు క్వాష్ పిటిషన్ హైకోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే..

## స్కాంలో ఉన్నది ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు: మంత్రి బొత్స



విజయవాడ: ప్రజాపాలన ప్రతినిధి టీడీపీ అధినేత చంద్రబాబుపై సెటైరికల్ పంచ్ వేశారు మంత్రి బొత్స సత్యనారాయణ.. దొరికితే దింగ.. దొరక్కపోతే దొర అన్నట్టుగా చంద్రబాబు ఇన్నాళ్లు ప్రవర్తించారు. ఇన్నాళ్లు తప్పులు చేసినా దొరకలేదు.. ఇప్పటికి దొంగ దొరికిపోయి జైలుకు వెళ్లారని చురకలంటించారు. అలాగే, స్కిల్ స్కాంలో అధికారుల పాత్ర ఉంటే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కాగా, తాజాగా మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ.. స్కిల్ స్కాం కేసులో ప్రేమ చంద్రారెడ్డి మీద మాకు ప్రత్యేక ప్రేమ ఏమీ లేదు. స్కాంలో ఎవరి పాత్ర ఉంటే వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటాం. అధికారులు అభ్యంతరం చెప్పిన తర్వాతే ఫైల్ సీఎం దగ్గరకు వెళ్తుంది. దానికి ముఖ్యమంత్రిదే బాధ్యత ఉంటుంది. రిమాండ్ కొనసాగింపు సందర్భంగా తానేం తప్పు చేయలేదని చంద్రబాబు అంటున్నారు. అందుకే ప్రజాజీవితంలో ఉన్న వాళ్లు జాగ్రత్తగా ఉండాలి. అవినీతి చేయకుండా పరిపాలన సాగించాలి..

# పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యం..

## రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 61 వ డివిజన్ 262 వ వార్డు సచివాలయ పరిధిలో శనివారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఉమ్మడి రమాదేవి వెంకట్రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. వాంబేకాలనీ హెచ్1 బ్లాక్ లో విస్తృతంగా పర్యటించి.. 320 గడపలను సందర్శించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరును వివరిస్తూ.. ఏ ఇంటికి ఏ పథకం ద్వారా ఎంత లబ్ధి చేకూరిందో వివరించారు. కులం, ప్రాంతం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వం సంక్షేమాన్ని అందజేస్తున్నట్లు మల్లాది విష్ణు వెల్లడించారు. గడిచిన నాలుగేళ్లలో సచివాలయ పరిధిలోని 1,440 కుటుంబాలకు అక్షరాలా 5 కోట్ల 92 లక్షల 69 వేల 441 రూపాయల సంక్షేమాన్ని అందించినట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు., ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించడమే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు వివరించారు. శాసనసభలో ప్రతిపక్షం వ్యవహరిస్తున్న తీరు జుగుప్సాకరమని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్ర పోషించడంలోనూ తెలుగుదేశం ఘోర వైఫల్యం చెందిందని విమర్శించారు. చట్టసభలలో రాష్ట్ర ప్రయోజనాలపై చర్చించవలసిందిపోయి వాటిని టీడీపీ సభ్యులు రాజకీయ వేదికలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అవినీతి కేసులో అరెస్టైన బాబు కోసం ప్రజా సమస్యలపై సభలో చర్చ జరగనీయకుండా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. పోడియం వద్ద కాగితాలు చించి విసిరివేయడం., స్పీకర్ ను, ముఖ్యమంత్రిని దుర్భాషలాడుతూ అనుచితంగా ప్రవర్తిస్తున్న తెలుగుదేశం శాసనసభ్యులను ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. శాసనసభలో టీడీపీ రౌడీయిజాన్ని రాష్ట్రం మొత్తం గమనిస్తోందని మల్లాది విష్ణు అన్నారు. ప్రజాస్వామ్యంలో శాసనసభకు ఉన్నటువంటి గౌరవాన్ని తగ్గిస్తూ తెలుగుదేశం చేస్తున్న రాక్షసకాండను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈఈ(ఇంజనీరింగ్) శ్రీనివాస్, డీఈలు గురునాథం, రామకృష్ణ, కోఆప్షన్ సభ్యులు నందెపు జగదీష్, నాయకులు నాళం బాబు, భోగాది మురళి, ఆర్.ఎన్.నాయుడు, నాగమణి, మీసాల బాలనాగమ్మ, వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నోరు అదుపులో పెట్టుకో.. కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి: రాష్ట్ర వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాలప్ప



ప్రజా పాలన ,(ఎస్ఆర్ పురం- ప్రతినిధి) ఎస్ఆర్ పురం మండలం కేంద్రంలో వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాలప్ప మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి నాయకులు ముఖ్యమంత్రి మంత్రులపై ఇష్టం వచ్చినట్లు అనూష వాక్యాలు చేస్తే తీవ్ర పరిమాణాలు ఉంటాయని అన్నారు. అసెంబ్లీ సమావేశంలో ప్రజా సంక్షేమం చంద్రబాబు చేసిన అవినీతి దోపిడి గురించి మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి పై టిడిపి ఎమ్మెల్యేలు అడ్డు తగిలి అనుచిత వాక్యాలు మాట్లాడి దళితుడైన డిప్యూటీ సీఎం నారాయణస్వామిని అవమానించడం నీచమైన చర్య అని అన్నారు. దళితులను అవమానించడం మొదట నుండి టిడిపి పార్టీ అజెండాగా చేస్తుందని అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి డిప్యూటీ సీఎం నారాయణ స్వామి ఉద్దేశించి జేబులు కొట్టేవాడని అవినీతిపరుడు అని అనడాన్ని తీవ్రంగా ఖండించారు. స్కిల్ డెవలప్మెంట్ యువతకు నైపుణ్య శిక్షణ పేరుతో ప్రజాధనాన్ని దోపిడీ చేయలేదని అన్నారు.అమరావతి భూ కుంభకోణం, ఫైబర్ నెట్ , రింగ్ రోడ్డు, ఇసుక దోపిడి వంటి అక్రమాలు చేయడం చంద్రబాబుకే సాధ్యమని అవినీతి చేయడం వైసిపి ప్రభుత్వానికి లేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి తెలిసిందల్లా పేదవారిని ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేయడం, రాష్ట్రాన్ని అభివృద్ధి పరంగా నడపడం తప్ప ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. అలాంటి వ్యక్తిని అవమానించేలా మాట్లాడడం సమంజసం కాదని. కోటం రెడ్డి శ్రీనివాసరెడ్డి నోరు అదుపులో పెట్టుకో మాట్లాడాలి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తీవ్ర పరిమాణాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మని ,మండల అధికార ప్రతినిధి తయ్యురు బాబు , కటికపల్లి మాజీ సర్పంచ్ మనీ, నాయకులు ,మహేష్, ఏకాంబరం, అమృత రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి: న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

మచిలీపట్నం సెప్టెంబర్ 23 ప్రజాపాలన :మచిలీపట్నం శనివారం క్రై సంస్థ వారి సహకారంతో న్యాయ సేవాధికారి సంస్థ వారిఆధ్వర్యంలో




బాల కార్మికులు, బాల్య వివాహాలపై డిస్టిక్ లీగల్ కన్వర్జెన్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ రామకృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ బాల్యవివాహాలను నిర్మూలించడానికి అధికారులు సమిష్టిగా పనిచేయాలని అన్నారు.బాల్య వివాహాలపై గ్రామస్థాయిలో ప్రజలకు ,తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించి బాల్యవాలను అరికట్టాలి అని అన్నారు. ప్రజల సమిష్టిగా పోరాడి బాల కార్మికులను బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించాలని అన్నారు. చిన్నతనం నుండే బాలలకు తమ హక్కులు తెలిసే విధంగా చట్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఫోక్సో జడ్జ్, ఐసిడిఎస్, రెవెన్యూ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న యువతకు అభినందలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట . సెప్టెంబర్ 23 (ప్రజా పా లన ప్రతినిధి.): నియామక పత్రాలు అందుకున్న యువతి యువకులకు అభినందనలు తెలిపి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఆదేశముల మేరకు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తున్నది. దీనిలో భాగముగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేళాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె. సంజీవరావు మాట్లాడుతూ, శనివారం 23-09-2023 న నరసారావుపేట ఇంజనీరింగ్ కాలేజీ, కోటప్పకొండ రోడ్, నరసారావుపేట, పల్నాడు జిల్లా నందు మెగా జాబ్ మేళా ను నిర్వించడం జరిగింది. ఈ మెగా జాబ్ మేళా కు 18 కంపెనీలు హాజరు కాగా 270 మంది హాజరుఅయ్యారు అందులో 119 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు.ఈ మెగా జాబ్ మేళాకు ముఖ్య అతిథి, నరసారావుపేట నియోజకవర్గ శాసనసభసభ్యులు.డా. గోపి రెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ వారు ఈ జాబ్ మేళ ను నరసారావుపేటలో నిర్వహించడం చాలా సంతోషకరం అని తెలియజేశారు మరియు నియామక పత్రలు అందుకున్న యువతకు అభినందలు తెలుపుతు మరియు వారిని మరెన్ని ఉన్నత శేఖరాలను అందుకునే విధంగా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలియజసినారు.ఈ కార్యక్రమములో అసిస్టెంట్ కలెక్టర్ కల్పన ఛైర్మన్ మిట్టాపల్లి రమేష్ , పిడి డిఆర్డిఏ. బి.బాలు నాయక్ , ఎంప్లోయిమెంట్ జెఈ ఓ శ్రీమతి పద్మ , నరసారావుపేట డిఎల్డిఓ వెంకటరెడ్డి , ఎన్ఈసి ఛైర్మన్ కోటేశ్వరరావు , ప్రిన్సిపల్ డా శ్రీనివాస కుమార్ , ప్రిన్సిపల్ డా హరికృష్ణ ప్రసాద్ , మరియు కళాశాల సిబంధి పాల్గొన్నారు. ఈ కార్యక్రమము కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిభంది ఏడ్నిఎస్డిఈ వి.సి.హెచ్. రామాంజినేయులు, డిస్టిక్ట్ ప్లేసెమెంట్ ఆఫీసర్ యం. రవీంద్ర నాయక్ , స్కిల్ హబ్ కోఆర్డినేటర్స్ వీరాంజినేయులు, రమ్యా మరియు కృపానందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఆరోగ్య వంతమైన ఆహారాన్ని అందించడమే లక్ష్యం: ఫుడ్ సేఫ్టీ కమీషనర్ జె.నివాస్






ప్రజాపాలన, స్పెషల్ కరస్పాండెంట్: ప్రజలకు ఆరోగ్యవంతమైన, సురక్షితమైన ఆహారాన్ని అందించటమే లక్ష్యంగా భారత ఆహార భద్రతా ప్రమాణాల సంస్థ (ఎఫ్ ఎస్ ఎస్ ఎస్ ఏ ఐ) నిబంధనలకనుగుణంగా మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ వాహనాలను రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమీషనర్ జె. నివాస్ శుక్రవారం మంగళగిరి ఎపిఐఐసి టవర్స్ ప్రాంగణంలో పరిశీలించారు. ఆహార పదార్థాలలో కల్తీని పరీక్షించే ప్రక్రియలో ఈ మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ సరికొత్త అధ్యాయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఆహారంలో కల్తీని అక్కడికక్కడే పరీక్షించి వెంటనే నివేదికను అందచేస్తారని చెప్పారు. ఆహార పదార్థాలలో కల్తీపై వినియోగదారులు, స్కూల్ పిల్లలకు ఈ వాహనాల ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. ఈ మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ద్వారా 80 రకాల ఆహార పదార్థాలను పరిశీలించే వీలుందని ఆయన వివరించారు. మారుమూల ప్రాంతాలనుండి సేకరించిన పాలు, తదితర పానీయాల శాంపిళ్లను ఈ వాహనంలో వున్న ఇంకుబేటర్ ద్వారా తరలించి సమీపంలో ని టెస్టింగ్ ల్యాబుల్లో పరీక్షిస్తారని తెలిపారు. ఫుడ్ పాయిజనింగ్, నీటిద్వారా వ్యాపించే వ్యాధుల శాంపిళ్లను కూడా భద్రపరచి సమీపంలోని పరీక్షా కేంద్రానికి తరలిస్తారన్నారు. ముందుగా నాలుగు జోన్లకు నాలుగు వాహనాలను అందుబాటులోకి తెస్తున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలో మరో 10 వాహనాలను కొనుగోలు చేస్తామని ఆయన చెప్పారు. ప్రముఖుల పర్యటనలు, జాతరలు, పండుగల సందర్భంగా ఈ మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ లలో ఆహార పదార్థాల్ని ఈ మొబైల్ ల్యాబుల్లో పరీక్షలు నిర్వహిస్తారని నివాస్ వివరించారు.

### ఎస్ఆర్ పురం మండలం చెందిన వ్యక్తికి కీలక బాధితులు అప్పగించిన బీసీవై పార్టీ అధినేత

### సీవైపి చిత్తూర్ జిల్లా సమన్వయ సారధిగా ఎం జయరాజ్



ప్రజా పాలన ,(ఎస్ ఆర్ పురం- ప్రతినిధి): ఎస్ఆర్ పురం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ముత్తుకూరు జయరాజ్ ను భారత చైతన్య యువజన పార్టీ (బీసీవైపి) జిల్లా సమన్వయ సారధిగా నియమించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ విధి, విధానాలు, సిద్ధాంతాలను ప్రజల్లో తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తాను మరియు జిల్లాస్థాయిలో బీసీవైపి లో కీలక బాధ్యతలు అప్పగించిన అధినేత బోడే రామచంద్ర యాదవ్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అమలు చేస్తున్న కోటి సభ్యత్వ నమోదు మరియు మేనిఫెస్టోను ప్రజల్లో తీసుకెళ్లడానికి వివిధ రకాలుగా ప్రయత్నిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



కార్వేటినగరం (ప్రజా పాలన ప్రతినిధి) కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో కార్వేటి నగరం చెందిన పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న శశిధర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ భక్తులు ప్రజలు వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి శనివారం ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు .ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆనందపురం గ్రామం 24 కాలనీలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం





భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 23:ఆనందపురం గ్రామం 24 లో సిద్దేశ్వర సేవా సంఘం యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆనందపురం పోలీస్ స్టేషన్ సిఐ రామచంద్రరావు గారు ఎస్సై నరసింహమూర్తి గారు ఎ యస్ ఐ తాకేశ్వరావు గారు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సుమారుగా 2000 మంది భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు సేకరించడం జరిగింది ఈ యొక్క అన్నసంతర్పణ కార్యక్రమానికి విరాళాలు ఇచ్చిన దాతలు కుప్ప రాజశేఖర్ సిఆర్పిఎఫ్ జై జవాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇమ్మంది శ్రీనివాసరావు కుప్ప సూరిబాబు కుప్ప చెంచునాయుడు కుప్ప శ్రీను తమ్మిరెడ్డి రాము ధావన్ కన్స్ట్రక్షన్స్ అండ్ ఇంటీరియర్స్ వారి సహాయ సహకారాలుతో ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సిద్దేశ్వర సేవా సంఘం యూత్ మరియు ఆనందపురం గ్రామ పెద్దలు ప్రజలు ఒ ఎస్ జి ఫౌండేషన్ శివ దళాయి పాల్గొనడం జరిగింది

## నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీలలో సెయింట్ ఆన్స్ విద్యార్థినులు ఎంపిక



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 23:భీమునిపట్నం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భీమిలి సెయింట్ ఆన్స్ స్కూల్ ప్లే గ్రౌండ్ లో నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు రెండు రోజుల పాటు నిర్వహించారు. ఈ పోటీలో భీమిలి,ఆనందపురం,పద్మనాభం,చినగదిలి మండలాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ పోటీలలో భీమిలి సెయింట్ ఆన్స్ ఎయిడెడ్ పాఠశాల (తెలుగు మీడియం) విద్యార్థినులు పాల్గొని వివిధ క్రీడలలో భీమిలి నియోజకవర్గం నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి సెలక్షన్స్ కు ఎంపికయ్యారనీ పాఠశాల కో ఆర్డినేటర్ సిస్టర్ దీపా చెప్పారు. అండర్ 14,అండర్ 17 బాలికల విభాగంలో 12 మంది విద్యార్థినులు ఎంపికయినట్లు తెలిపారు. కోకో,వాలీబాల్,త్రోబాల్,బాల్ బాడ్మింటన్,హై జంప్ లలో ఎంపికయినట్లు చెప్పారు. విద్యార్థినులను సిస్టర్ దీపా,సిస్టర్ మరియా గ్రేస్, పిఈటీ ఎన్. శ్రీను, పాఠశాల సిబ్బంది విద్యార్థినులను అభినందించారు.

## యూనియన్ గా ఏర్పడిన దాచేపల్లి మండల రూరల్ వివో ఎస్



దాచేపల్లి ప్రజాపాలన న్యూస్: పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం లో డిఆర్డిఏ వైఎస్ఆర్ క్రాంతి పథకంలో పనిచేస్తున్న దాచేపల్లి రూరల్ వివో ఎస్ మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ మీటింగ్ లో వివో ఎస్ అందరూ కలిసి యూనియన్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ యూనియన్ లో భాగంగా దాచేపల్లి యూనియన్ ప్రెసిడెంట్ గా వల్లభాపురం సుమతి వైస్ ప్రెసిడెంట్ గా ఆకూరి నాగలక్ష్మి, సెక్రటరీగా నూక బత్తిన మరియమ్మ ,జాయింట్ సెక్రటరీగా పాలడుగు జోష్న ట్రెజరర్ గా కొల్లేరు శైలజ సలహాదారులుగా పేరెల్లి లోకయ్య మీసాల అచ్చయ్య కట్టా హైమావతి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరందరూ తమకిచ్చిన బాధ్యతను మా మీద పెట్టిన నమ్మకాన్ని సక్రమంగా నిర్వహిస్తామని, వివో ఎస్ కి సమస్య వచ్చినప్పుడు అందరం కలిసి పోరాడతామని, హామీ ఇవ్వటం జరిగింది. ఎన్నిక కాబడిన వీరందరినీ వివో ఎస్ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దాచేపల్లి మండల రూరల్ వివో ఎస్ హాజరు కావడం జరిగింది.

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు



నందిగామ సెప్టెంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి: పుర పాలక సంఘం పట్టణ అభివృద్ధిలో భాగంగా 14 వ వార్డులో సిసి రోడ్డు సిసి డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మె ల్యే మొండితోక జగన్మోహన్ రావు శంకుస్థాపన చేశా రుఈ కార్యక్రమంలో కమిషనర్ జయరామ్ఏ పి పి రంగారావు ఏజీపీ మట్ట ప్రసాద్ మున్సిపల్ లాయర్ పింగళి నరసింహారావుఏ ఈ పని శ్రీనివాస్ మార్కెట్ యార్డ్ చైర్మన్ మస్తాన్ కో ఆప్షన్ సభ్యులు దాస్ అచ్చి చిన్నబాబు టౌన్ పార్టీ అధ్యక్షులు వార్డులోని ప్రజలు పాల్గొన్నారు

## గణనాథుడి సన్నిధిలోఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ సెప్టెంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలోని గీతా మందిరం వద్ద వినాయక చవితి సంద ర్భంగా ఏర్పాటు చేసిన గణనాథుడీని శాసనస భ్యు లు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శనివా రం దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## చంద్రబాబు కోసం 15 రోజులుగా దీక్షలు



జగ్గయ్యపేట సెప్టెంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి:జా తీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పై అక్రమ కేసులు మరియు అరెస్టును నిరసిస్తూ పట్టణంలో గత 15 రో జులుగా జరుగుతున్న దీక్ష శిబిరంలో శనివారం వత్స వాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్ల మూడి రాంబాబు అధ్యక్షతన జరిగిన దీక్షలో వత్స వాయి మండలం నుండి మంగొల్లు గ్రామం నుండి మ న్నె నారాయణరావు గారు మరియు గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బొల్లం పురుషోత్తం గార్ల ఆధ్వ ర్యంలో మంగొల్లు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకు లు దీక్షలో కూర్చున్నారు. వీరికి టిడిపి జాతీయ కోశా ధికారి నియోజకవర్గ తెలుగుదేశం పా ర్టీ ఇన్చార్జి శ్రీ రాం రాజగోపాల్ తాతయ్య మరియు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరాం లు సం ఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్న వారికి కండువాలు కప్పి దీక్షను ప్రారంభించారు.

## జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం



శ్రీకాళహస్తి ప్రజా పాలన ప్రతినిధి.: ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం తిరుపతిలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ మీడియా ప్రధాన కార్యదర్శి అజయ్ కల్లం గారిని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి అంజూరు చక్రధర్ కలిసి నియోజకవర్గం యొక్క పార్టీ కార్యచరణ, విధివిధానాల గురించి సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో జనసేన పార్టీ కార్యవర్గం మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఆయుష్మాన్ భవః పథకంపై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ సెప్టెంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయుష్మాన్ భవః ప థకంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో శా సనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు పాల్గొని వైద్యా, ఆరోగ్య సిబ్బందితో మాట్లాడారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సేవల ను ప్రజల వద్దకే తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం ఆ యుష్మాన్ భవః పేరుతో సరికొత్త కార్యక్రమం శ్రీకారం చుట్టిందని, ఆయుష్మాన్ భవ హెల్త్ కార్డుతో పేదలు రూ.5 లక్షల ఆరోగ్య భీమా పొందవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భవ హెల్త్ కార్డులను ఆశా వర్కర్ల వద్ద ఆన్లైన్ చేసుకోవాలని సూచించారు. ఈ హెల్త్ కార్డు ప్రతి ఆరోగ్యశ్రీ ఆసుపత్రిలో చెల్లుబాటు అవుతుందని చెప్పారు. హెల్త్ కార్డు ద్వారా సదరు రో గికి అందిన వైద్యం, అందించిన మందుల వివరాలను ఆధార్ కార్డుతో అనుసంధానం చేయడం జరుగుతుం దని, తద్వారా ఎప్పుడైనా వేరే ఆసుపత్రికి వెళ్లిన ఆ ధార్ కార్డు ఆన్ లైన్ లో ఎంటర్ చేయగానే ఆ వ్యక్తికి జరిగిన వైద్య వివరాలు వెలువడతాయని తెలిపారు. ఆయుష్మాన్ భవ హెల్త్ కార్డుతో దేశంలో ఎక్కడైనా ఉ చితంగా వైద్యం చేయించుకోవచ్చని, దీర్ఘకాలిక వ్యా ధులకు కూడా ఆయుష్మాన్ భవః పథకం వర్తిస్తుందని చెప్పారు. ఈ పథకం పై ప్రజలకు విస్తృత అవగాహన కలిగించాలని, దీనివల్ల కలిగే ప్రయోజనాలను వారికి వివరించాలని సూచించారుఈ కార్యక్రమంలో ఆసుప త్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, మార్కెట్ యార్డ్ చైర్మన్, ఆసుపత్రి సూపరిండెండెంట్, స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైద్యారోగ్య సి బ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్ సంపూర్ణ పోషణ పదార్థాల ప్యాకెట్లను సద్వినియోగం చేసుకోవాలి



బాపట్ల జిల్లా ప్రజపాలన 23: గర్భిణులు బాలింతలు, జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ పదార్థాల ప్యాకెట్లను సద్వినియోగం చేసుకోవాలి.ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు వైఎస్సార్ సంపూర్ణ పోషణ ఆహార మాసోత్సవాలలో భాగంగా బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామంలో గర్భిణులకు మరియు బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ గురించి వివరించి, ఆహార పదార్థాల విషయంలో తీసుకోవలిసిన జాగ్రత్తలు గురించి వివరిస్తున్న ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు మరియు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మరియు ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ సౌజన్య. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం బాలింతలకు గర్భిణులకు సంపూర్ణ పోషణ కొరకు ఆహార పదార్థాలను ప్యాకింగ్ చేసి పంపిణీ చేయటం సంతోష దాయకమని తెలియ జేసి తన సెగ్మెంట్ పరిధిలోని బాలింతలకు పోషణ పదార్థాలు పంపిన జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గర్భిణులకు సుఖప్రసవం జరగాలని కోరుకుంటూ...తల్లులు అయిన బాలింతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సెక్రటరీ పి వెంకటేశ్వర రావు, ఏ యన్ ఎమ్ రత్న మాల, సీ హెచ్ ఓ అనుషా, అంగన్వాడీ కార్యకర్తలు, లేడీ కానిస్టేబుల్ వాణి, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగరాజు, కార్తీక్ మరియు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




పల్నాడు జిల్లా .నరసరావుపేట. సెప్టెంబర్ 23( ప్రజా పాలన ప్రతినిధి): రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికులను క్రమబద్ధీకరించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి వైదన వెంకట్ డిమాండ్ చేశారు. . ఏఐటీయూసీ అనుబంధ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నరసరావుపేట శాఖ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులు, వాటర్ వర్కర్స్, ఎలక్ట్రికల్స్, వెల్డింగ్, స్వచ్ఛభారత్, క్లాఫ్ డ్రైవర్లకు హెల్త్ అలవెన్స్ అమలు చేయాలని కోరారు. కార్మికులకు నాణ్యమైన పనిముట్లు, ప్రమాదబీమా, రక్షణ పరికరాలు ఇవ్వలేదన్నారు. కార్మికుల పీఎఫ్ ఖాతాలు సరిచేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. కార్మికులు చెత్త ఎత్తటానకి వినియోగించే పుష్కార్ట్ బండ్లు గత సంవత్సరాల కాలం నుంచి మరమత్తులకు గురయ్యాయని, ఇందువల్ల కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,. గతంలో మున్సిపల్ కార్మికులకు ఫైర్ స్టేషన్ సమీపంలో, గాంధీ పార్కు వద్ద హాజరు పాయింట్లు ఏర్పాటు చేసి హాజరు నిర్వహించేవారని, ప్రస్తుతం ఆయా వార్డుల సచివాలయం దగ్గర హాజరు వేస్తున్నారని తెలిపారు. ఈ పనిచేసేవారిలో అత్యధికంగా మహిళా కార్మికులు ఉండటం వల్ల ఇబ్బందులు పడుతున్నారని గతంలో మాదిరి హాజరు పాయింట్ల వద్ద హాజరు వేసేలా ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో %ఖఱ఑౩% ఏరియా అధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య,యూనియన్ నాయకులు చిరుగురి జక్రం,బుదాల దేవిడ్,దీనమ్మ, కొండమ్మ,రాజశేఖర్,శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పిస్తాం

**డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సి. వి .శ్రీనివాస ప్రసాద్**



ఏర్పేడు ప్రజాపాలన న్యూస్. శనివారం ఆమందూరు పంచాయతీలోని పార్ష్యలైజేషన్ పాండును సందర్శించడం జరిగింది. ఈ పాండు వర్షాకాలంలో నీ రు నింపడం వలన దాని కింద ఉండే చెట్లకు మరియు పొలాలకు నీటిని అందుబాటులో కి తేవచ్చు. ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలోని ప్రతి కుటుంబానికి సబ్ కార్డు ఉంటే తప్పనిసరిగా 100 రోజులు పనిని కల్పిస్తామని తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ చిన్న, సన్న కారు రైతులకి పండ్ల తోటలు, పూలతోటలు పెంచే అవకాశం ఉ ండేవారికి సకాలంలో లోన్లు ఇప్పించి వారి యొక్క జీవన ప్రమానం మెరుగుపరచడానికి సహాయపడగలమని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మరియు ఈ అవకాశం వలన మూడు లేదా నాలుగు సంవత్సరాల వరకు ప్రభుత్వం నుంచి సహాయం పొందగలరని తెలియజేశారు.

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన ముగ్గురు కుటుంబాలకు న్యాయం చేయాలి



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. :జగ్గంపేట నియోజకవర్గం రాజపూడి శివారు గ్రామం సీతారామపురం గ్రామంలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన ముగ్గురు కుటుంబాలకు న్యాయం చేయాలని జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ పాఠం శెట్టి సూర్యచంద్ర , మృతి చెందిన కుటుంబ సభ్యులు, మరియు బంధువులు, జనసైనికులతో పెద్దాపురంలో రహదారిపై ధర్నా.పాఠంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ బాధితుల కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.విద్యుత్ శాఖ అధికారులు ధర్నా చేస్తున్న సంఘటన స్థలానికి రావాలని డిమాండ్ చేశారు.విద్యుత్ షాక్ తో మృతి చెందిన ప్రతి కుటుంబానికి ఒక్కొక్కరికి 25 లక్షల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.మృతుల కుటుంబాలకు న్యాయం జరిగే వరకు జనసేన పార్టీ అండగా ఉంటుందని అన్నారు. మృతుల కుటుంబాలకు న్యాయం జరిగే వరకు మృతుల పోస్టుమార్టం నిర్వహించద్దని పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి వద్ద జనసేన పార్టీ నాయకులు పాఠం శెట్టి సూర్యచంద్ర డిమాండ్ చేశారు.

## రాజమండ్రి లోకేష్ క్యాంప్ ఆఫీస్‌లో నారా భువనేశ్వరి, నందమూరి బాలకృష్ణను కలసి మద్దతు తెలియజేసిన జగ్గంపేట మహిళా శక్తి కమిటీ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : జగ్గంపేట నియోజకవర్గంలో టిడిపి మహాశక్తి మహిళా కమిటీ సభ్యులు శనివారం రాజమండ్రి లోకేష్ క్యాంప్ ఆఫీస్ లో చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరిని హిందూపురం శాసనసభ్యులు యువరత్న నందమూరి బాలకృష్ణ కలిసి బాబుకి అండగా మేముంటాము అంటూ మద్దతు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీని కలిశారు. సందర్భంగా భువనేశ్వరి, బాలకృష్ణ మహిళా శక్తి కమిటీలో ప్రతి సభ్యురాలిని ఆప్యాయంగా పలకరించి చంద్రబాబు నాయుడు పై మీరు చూపిస్తున్న ఆప్యాయత అనురాగాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. సైకో జగన్ రెడ్డి రాక్షస పరిపాలన ప్రజల్లోకి తీసుకెళ్లి జ్యోతుల నెహ్రూ కి టిడిపికి విజయం చేకూర్చడానికి మీరు చేస్తున్న సేవలకు ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కంచుమర్తి రాఘవ, దాపర్తి సీతారామయ్య, కొత్త కొండబాబు, మహిళా శక్తి కమిటీ సభ్యులు కోట సత్యవతి, పోలినాటి ధర్మానందకుమారి, నకిరెడ్డి సూర్యవతి, గుమ్మల అనంతలక్ష్మి, రాపాక లక్ష్మి, గొల్లవిల్లి శ్రీదేవి, ఎల్లాటి అమ్మాజీ, గెద్దాడ సత్యవేణి, చెక్క మరియా, తిప్పన సత్యవతి, గుండుపల్లి సుజాత, గొల్లవిల్లి వరలక్ష్మి, కడారి లక్ష్మి, మండపాక అప్పన్న దొర తదితరులు పాల్గొన్నారు

## జగ్గంపేట లో ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :జగ్గంపేట మండలం లో జగ్గంపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎమ్ .పూర్ణిమ ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెలలో 1 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు జరిగే మాసోత్సవాల భాగం గా నేడు జగ్గంపేట లో పౌష్టికాహార మాసోత్సవాలు ఘనం గా జరిపించారు..ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో వర్షాలు ఎక్కువగా ఉండడం వలన ప్రతి వారు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది.అందుకనే మన ప్రభుత్వం వారు ఈ కార్యక్రమాన్ని ఈ నెలలో నిర్వహించారు. ప్రజలలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి అని , చిరుధాన్యాల ప్రాముఖ్యత ను గుర్చి తెలియజేసి, గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకునే విధంగా ప్రోత్సహించి ప్రతీ అంగన్వాడీ కేంద్రములో ఇచ్చే వైఎస్ఆర్ సంపూర్ణ పోషణాపథకాన్ని లబ్దిదారులు మాత్రమే వినియోగించుకునేలా చూడాలి. మీ కేంద్ర పరిధిలో ఏ ఒక్కగర్భిణీ స్త్రీ, బాలింత పౌష్టికాహార లోపంతో ఉండకుండా చూడవలసిన బాధ్యత మీదే..ముఖ్యంగా కిశోర బాలికలకు బాల్య వివాహాలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలి. అందరూఅంగన్వాడీ కార్యకర్తలు ప్రజలలో అవగాహన తీసుకురావాలి.భోజనం విషయం లో సమయ పాలన పాటించాలి.ఈరోజుల్లో అందరూ హడావిడి పడుతూ ఆహారం పై శ్రద్ధ లోపించి అనారోగ్యం పాలవుతున్నారు. సంపూర్ణ ఆహారం మనిషినీ ఉ త్తేజితులను చేస్తుంది.ఆరోగ్యంగా ఉంచుతుంది అని పౌష్టికాహార సమావేశంలోప్రాజెక్ట్ అధికారిణి పూర్ణిమ అన్నారు. తదుపరి జగ్గంపేట లో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఎస్. అమ్మాజీ , జి . సునీత, ఏ. పార్వతీ, పి బూసమ్మ, యస్ కే. కరీ మున్నీసా అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## పవన్ "ఓజి" షూట్ పై లేటెస్ట్ అప్డేట్.!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా యంగ్ హీరోయిన్ ప్రియాంక మోహన్ హీరోయిన్ గా యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న సాలిడ్ యాక్షన్ గ్యాంగ్ స్టర్ డ్రామా "ఓజి" కోసం అందరికీ తెలిసిందే. మరి సినిమా ఫస్ట్ గ్లింప్స్ తో పాన్ ఇండియా లెవెల్లో సాలిడ్ అంచనాలు నెలకొనగా ఈ సినిమా షూటింగ్ ఇప్పుడు శరవేగంగా కంప్లీట్ అవుతుంది. పవన్ లేని పోర్షన్స్ ని మేకర్స్ ఇన్ని రోజులు కంప్లీట్ చేయగా ఇప్పుడు అయితే సాలిడ్ అప్డేట్ ఈ సినిమా షూట్ కోసం తెలుస్తుంది. ఈ అక్టోబర్ 27న ఓజి షూట్ కాకినాడ పోర్ట్ లో జరగనుంది అంటూ లేటెస్ట్ బజ్ ఒకటి వైరల్ గా మారింది. మరి ఇందులో పవన్ కూడా పాల్గొననున్నారని టాక్. మరి దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా అర్జున్ దాస్, శ్రీయ రెడ్డి తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. అలాగే థమన్ సంగీతం అందిస్తుండగా డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## "యానిమల్" నుంచి రష్మిక లుక్ వచ్చేసింది.!




ప్రస్తుతం బాలీవుడ్ సినిమా దగ్గర భారీ అంచనాలు పెట్టుకొని రిలీజ్ కి రాబోతున్న మరో చిత్రమే "యానిమల్". దర్శకుడు సంజీవ్ రెడ్డి వంగ హిందీలో చేస్తున్న రెండో సినిమా ఇది కాగా దీనిలో యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో రణబీర్ కపూర్ అయితే నటించాడు. మరి బాలీవుడ్ లో నెక్స్ట్ బిగ్ థింగ్ అవుతుంది అని సాలిడ్ హైప్ ఉన్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఒక ప్లానింగ్ ప్రకారం సినిమా అప్డేట్స్ ఇస్తుండగా లేటెస్ట్ గా అయితే సినిమా హీరోయిన్ రష్మికా మందన్నా ఫస్ట్ లుక్ ని అయితే రిలీజ్ చేశారు. మరి ఇందులో రష్మిక చీర కట్టులో చాలా సింపుల్ అండ్ హోమ్లీ లుక్స్ లో కనిపిస్తుంది అని చెప్పాలి. దీనితో ఈ లుక్ కూడా మంచి అంచనాలు అందుకుంది. ఇక ఈ చిత్రానికి అయితే హర్ష వర్ధన్ రామేశ్వర్ సంగీతం అందించగా టి సిరీస్ భద్రకాళి పిక్చర్స్ వారు సంయుక్తంగా నిర్మాణం వహించారు. అలాగే ఈ డిసెంబర్ 1 న భారీ లెవెల్లో పాన్ ఇండియా భాషల్లో ఈ చిత్రం రిలీజ్ కాబోతుంది.

## ఇమేజ్‌ని బుర్రకెక్కించుకోవద్దు.. విశాల్‌కి హైకోర్ట్ సూచన



హీరో విశాల్ పై లైకా ప్రొడక్షన్స్ కోర్టుల పరిధిలో పోరాడుతున్న సంగతి తెలిసిందే. ఈ కేసులో కోర్టు వ్యాఖ్యలు ఇప్పుడు చర్చగా మారాయి. ఇంతకీ కోర్టు ఏమందంటే..? మీ ఇమేజ్‌ను బుర్రకెక్కించొచుకోవద్దు! అని మద్రాస్ హైకోర్టు హీరో విశాల్ కు అక్షింతలు వేసింది. కోర్టు ఆదేశాలను పాటించడంలో తన ఆస్తి వివరాలను దాఖలు చేయడంలో విఫలమైనందుకు అతడిని కోర్టు తప్పు పట్టింది. మీరు అందరిలాగే ఉన్నారు. మీరు ఈ కోర్టుకు వచ్చినప్పుడు లిటిగెంట్ !అని జస్టిస్ పిటి ఆశా శుక్రవారం నాటి విచారణలో అన్నారు. విశాల్ చెల్లించాల్సిన రూ. 21.9 కోట్ల రికవరీ కోసం లైకా ప్రొడక్షన్స్ దాఖలు చేసిన దావాను విచారిస్తున్నప్పుడు కోర్టు ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. కోర్టు సూచించిన విధంగా విశాల్ కోటి డిపాజిట్ చేయాల్సి ఉండగా.. న్యాయమూర్తి విశాల్ ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవడం కోసం అతడి ఆస్తుల జాబితాతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించారు. అయితే గతంలో ఓమారు విశాల్ అఫిడవిట్ దాఖలు చేయడంలో విఫలమైనందున విశాల్ నటించిన మార్క్ అంటోని సినిమా విడుదలపై కోర్టు స్టే విధించింది. కోర్టుకు వ్యక్తిగతంగా హాజరైన విశాల్ ఇచ్చిన హామీని అనుసరించి, న్యాయమూర్తి స్టేను తొలగించి అఫిడవిట్ దాఖలు చేయడానికి మరికొంత సమయం ఇచ్చారు. శుక్రవారం ఈ పిటిషన్ తదుపరి విచారణకు రాగా, కోర్టు దానిని ఉపసంహరించుకుంది. పదేపదే హెచ్చరించిన తర్వాత కూడా అఫిడవిట్ దాఖలు చేయడంలో విఫలమైనందుకు నటుడు విశాల్ పై కోర్టు సీరియస్ అయింది. వాస్తవానికి ఆన్‌లైన్ ఫైలింగ్ విధానంలో తాను అఫిడవిట్ దాఖలు చేశానని విశాల్ తెలిపారు. తనకు 28 రోజుల సినిమా షూటింగ్ ఉన్నందున, ఈ కేసులో తాను హాజరుకాలేనని కోర్టును అభ్యర్థించాడు. కానీ కోర్టు అతని వ్యక్తిగత అభ్యర్థనను తిరస్కరించింది. అతడికి సంబంధించిన అన్ని ఆస్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయడానికి మరికొంత సమయం ఇచ్చింది. సెప్టెంబరు 15న థియేటర్లలో విడుదలైన -మార్క్ ఆంటోని- సానుకూల సమీక్షలను అందుకోవడంతో విశాల్ తిరుపతిని సందర్శించారు. నటుడు తిరుపతి ఆలయాన్ని సందర్శించి ఆశీర్వాదం పొందారు. మొత్తం సిబ్బంది చేసిన కృషికి విశాల్ కృతజ్ఞతలు తెలిపారు. సైన్స్ ఫిక్షన్ టైమ్ ట్రావెల్ గ్యాంగ్‌స్టర్ డ్రామా అయిన ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. విడుదలకు ముందు వివాదాలను ఎదుర్కొన్నప్పటికీ, ఈ చిత్రం షెడ్యూల్ ప్రకారం విడుదలైంది. థియేటర్లలో మొదటి రోజు రూ. 6.5 కోట్లు వసూలు చేసింది. తొలి మూడు రోజుల్లో 20కోట్లు పైగా వసూలు చేస్తుందని అంచనా వేస్తున్నారు. అసలు లైకాతో గొడవేంటి? విశాల్ సొంత నిర్మాణ సంస్థ కోసం సినీ ఫైనాన్షియర్ అన్బుచెజియన్ కు చెందిన గోపురం ఫిల్మ్స్ నుండి 21.29 కోట్ల అప్పు తీసుకున్నాడు. అయితే ఈ మొత్తాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ చెల్లించింది. అయితే ఈ మొత్తాన్ని విశాల్ తిరిగి చెల్లించేవరకు అతని అన్ని సినిమా హక్కులను లైకాకు ఇవ్వాలనే ఒప్పందాన్ని కుదుర్చుకుంది. అయితే ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించి వీరమే వాగై చూడం సినిమాను విడుదల చేసినందుకు విశాల్‌పై లైకా ప్రొడక్షన్ మద్రాస్ హైకోర్టులో కేసు వేసింది. ఈ కేసులో ప్రస్తుతం విచారణ సాగుతోంది. కోర్టు ఆదేశాల మేరకు పత్రాలు దాఖలు చేయనందున విశాల్‌పై కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోకూడదని న్యాయమూర్తి ప్రశ్నించారు. విశాల్ తనను కోర్టు కంటే పెద్దగా భావించకూడదు. కోర్టు ముందు అందరినీ సమానమేనని న్యాయమూర్తి అన్నారు.

## అట్లీ - అల్లు అర్జున్.. మ్యాటర్ ఎంతవరకు వచ్చిందంటే?



అల్లు అర్జున్ పుష్ప సినిమా తర్వాత ఏ ప్రాజెక్టును తొందరగా సెట్స్ పైకి తీసుకు వస్తాడు అనే విషయంలో కొత్త కన్ఫ్యూజన్ అయితే క్రియేట్ అవుతుంది. అనుకున్న ప్లాన్ ప్రకారం అయితే ముందుగా ఐకాన్ సినిమాను మొదలుపెట్టాలి కానీ ఆ ప్రాజెక్టు క్యాన్సిల్ అయిన విషయం తెలిసిందే. ఇక లిస్టులో ఆ తర్వాత చాలా మార్పులు వచ్చాయి. త్రివిక్రమ్ శ్రీనివాస్ తో కూడా ఒక సినిమా స్టార్ట్ చేసే అవకాశం అయితే ఉంది. అయితే ఇంతలో లైనప్ లోకి సందీప్ రెడ్డి వంగ కూడా వచ్చేసాడు. అంతే కాకుండా తమిళ్ ప్రముఖ దర్శకుడు అట్లీ కూడా ఉన్నట్లు తెలియడంతో ఇప్పుడు బన్నీ భవిష్యత్తు ప్రాజెక్టులపై అన్ని లాంగ్వేజ్ లలో ఆసక్తి అయితే పెరుగుతోంది. తమిళ ఇండస్ట్రీలో నే కాకుండా ఇప్పుడు బాలీవుడ్ లో కూడా అట్లీ పేరు గట్టిగానే వైరల్ అవుతుంది. దీంతో పరభాష మార్కెట్లో మరింత క్రేజ్ అందుకోవాలి అంటే ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ దర్శకుడితో ఒక సినిమా చేయాల్సిందే అనేలా బన్నీ అయితే ఆలోచిస్తున్నాడు. అయితే ఇటీవల ప్రత్యేకంగా అట్లీ కోసం ముంబై కూడా వెళ్ళాడు. అక్కడే స్టోరీ సిట్టింగ్ కూడా జరిగినట్లుగా తెలుస్తోంది. కొన్ని కథలపై బన్నీ డైరెక్టర్ చాలా మాట్లాడుకున్నట్లు సమాచారం. అయితే ఇంకా ఏ కథ అనేది మాత్రం ఫైనల్ కాలేదు. ముంబైకి వెళ్లగా అల్లు అర్జున్ కు సంబంధించిన కొన్ని వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. చాలాసేపు ప్రత్యేకంగా దర్శకుడి తో మాట్లాడిన అల్లు అర్జున్ తప్పకుండా ప్రాజెక్ట్ చేద్దామనేలా మాట కూడా తీసుకున్నట్లుగా తెలుస్తోంది. అయితే పుష్ప సినిమా ఆగస్టులో రాబోతోంది, ఆ తర్వాత అల్లు అర్జున్ టైముంటే ముందుగానే త్రివిక్రమ్ ప్రాజెక్టును మొదలుపెట్టే అవకాశం ఉంటుంది. ఇక ఆ లోపు అట్లీ కథ సెట్ అయ్యింది అంటే మరొక ప్రాజెక్టును వెంటనే స్టార్ట్ చేసే ఛాన్స్ ఉంది. ఇక బన్నీ భవిష్యత్తు ప్రాజెక్టులు ఎప్పుడూ మొదలవుతాయి ఎవరితో ఉంటుంది అనేవి మాత్రం కాలమే నిర్ణయిస్తుంది. ఇక మరోవైపు అట్లీ విజయ్ తో అలాగే మరోసారి షారుఖ్ తో కూడా కలిసి వర్క్ చేయాలని అనుకుంటున్నాడు. బన్నీతో వర్క్ చేస్తే కూడా అతనికి సౌత్ లో మరింత కలిసివచ్చే అవకాశం ఉంటుంది. మరి వీరి కలయిక ఎప్పుడు ఓకే అవుతుందో చూడాలి.

## చెల్లి పెళ్లికి ప్రియాంక చోప్రా డుమ్మాపై ఆరాలు




బాలీవుడ్ అందాల కథానాయిక పరిణీతి చోప్రా పెళ్లికి తన సోదరి ప్రియాంక చోప్రా డుమ్మా కొడుతోందా? అంటే అవుననే మీడియాలో కథనాలొస్తున్నాయి. నేటి పెళ్లి వేడుకలో ప్రియాంక చోప్రా- నిక్ జోనాస్ జోడీ సందడి పెద్ద ఎత్తున ఉంటుందని ఊహించిన వారికి ఇది షాకింగ్ వార్త. నిజానికి ప్రియానిక్ పెళ్లిలో పారీ సందడి అంతా ఇంతా కాదు. అందుకే ఇప్పుడు తన చిట్టి చెల్లెమ్మ పరిణీతి పెళ్లిలో పీసీ తప్పక వాలిపోతుందని, బోలెడంత హంగామా సృష్టిస్తుందని అంతా భావించారు. కానీ ఇంతలోనే ఇది ఊహించని ఝలక్. ప్రియాంక చోప్రా జోనాస్ తన కజిన్ సోదరి పరిణీతి చోప్రా- ఆప్ నాయకుడు రాఘవ్ చద్దాల బిగ్ డే సందర్భంగా చాలా సింపుల్ గా శుభాకాంక్షలు తెలిపారు. ఇన్ స్టా వేదికగా పరిణీతి ఒక అందమైన ఫోటోను పోస్ట్ చేసి ఇలా రాసింది. మీ బిగ్ డే మీరు సంతోషంగా సంతృప్తిగా ఉన్నారని నేను ఆశిస్తున్నాను అని పీసీ వ్యాఖ్యానించింది. ఇన్‌స్టాగ్రామ్ కథనాన్ని బట్టి ప్రియాంక ప్రస్తుతం అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో ఉన్నందున తన చెల్లెలు పరిణీతి పెళ్లికి రావడం లేదని ఊహిస్తున్నారు. సెప్టెంబరు 24న పరిణీతి, రాఘవ్‌ల వివాహం జరగనుంది. ఉదయపూర్- లీలా ప్యాలెస్‌లోని తాజ్ లేక్‌లో వివాహ వేడుకకు ఒక రోజు ముందు ప్రీ వెడ్డింగ్ వేడుకలు ప్రారంభమయ్యాయి. శనివారం ఉదయం 10 గంటలకు జరిగిన పరిణీతి చూర పండుగతో వేడుకలు ప్రారంభమయ్యాయి. మధ్యాహ్నం 12-4 గంటలకు స్వాగతం కార్యక్రమం... కుటుంబీకులు, అలాగే వధూవరులు కూడా రాత్రి 7 గంటలకు పార్టీలో సందడి చేస్తారు. -లెట్స్ పార్టీ లైక్ ఇట్స్ 90- అనే థీమ్‌పై ఈ పార్టీ కన్నుల పండుగగా సాగనుంది. సెప్టెంబరు 24న అసలైన పెళ్లి వేడుకలు ప్రారంభమవుతాయి. సాయంత్రం 4.00 గంటలకు అతిథులతో కుటుంబీకులతో సందడిగా సెలబ్రేషన్స్ జరుగుతాయి. ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు పెళ్లి జరుగుతుంది. లీలా ప్యాలెస్ ప్రాంగణంలో రిసెప్షన్ గాలా 8.30 గంటలకు ఉంటుంది. పీసీ అమెరికా నుంచి రాలేకనే ఆగిపోయిందా? లేక ఇంకేవైనా బలమైన కారణాలున్నాయా? అంటూ ఇప్పుడు ఆరాలు మొదలయ్యాయి. అతిథులకు స్ట్రిక్ట్ రూల్స్: సెప్టెంబర్ 24న రాఘవ్ చద్దా - పరిణీతి చోప్రాల వివాహానికి ఉదయ్‌పూర్ ఆతిథ్యం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. రాఘవ్ - పరిణీతి ధోల్ దరువుల సందడి నడుమ నిన్న ఉదయపూర్ చేరుకున్నారు. ప్రస్తుతం వీరి ప్రీ వెడ్డింగ్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు కూడా హాజరు కానున్నారు. ఈ రాయల్ వెడ్డింగ్‌లో 100 మంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను నియమించారు. హోటల్ లీలా ప్యాలెస్ పిచోలా సరస్సు మధ్యలో ఉంది. కాబట్టి సరస్సు మధ్యలో నాలుగైదు బోట్లలో సెక్యూరిటీ గార్డులను మోహరించనున్నారు. ఇక్కడి జెట్టీ (బోటు వరకు నిర్మించిన ప్లాట్‌ఫాం) వద్ద కూడా ప్రత్యేక భద్రతను ఏర్పాటు చేశారు. అంతే కాదు పెళ్లిలో కూడా కట్టుదిట్టమైన భద్రతా నియమాలు ఉంటాయి. వివాహానికి హాజరయ్యే ఎవరైనా పూర్తిగా స్కాన్ చేయబడతారు. అంతే కాదు ఈ మూడు రోజుల పాటు సిబ్బంది ఎవరూ ప్రాంగణం నుండి బయటకు రాకూడదు. వెన్యూలోనే ఉంటారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.